

## ఆమనగల్లు జాతరలో అపశృతి

పలువురికి గాయాలు..

సూర్యాపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

2వ పేజీలో..

వేములపల్లి, మార్చి 04(ప్రభాతవార్త


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 05, మార్చి 2026 | 16 పేజీలు




# విధులు వదిలి.. ఓదార్పు యాత్ర..!



**సూర్యాపేట బ్యూరో (ప్రభాతవార్త) :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధి ఖమ్మం జాతీయ రహదారిపై ఉన్న ఓ మండలానికి చెందిన అధికారి చేసిన అక్రమాలు రోజుకొకటి చొప్పున వెలుగులోకి వస్తున్నాయి. గత నాలుగు రోజులుగా "వార్త దినపత్రిక లో" వరుస కథనాలు వెలువడుతున్న తరుణంలో, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి ఉన్న కార్యాలయానికి మండల పరిధిలో పని చేస్తున్న ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు మండల కార్యాలయానికి చేరుకుని, అవినీతి అధికారికి అండగా నిలిచినట్లు తెలుస్తోంది. చేసేవన్నీ తప్పులు, పైగా వాటిని కప్పిపుచ్చుకునేందుకు అనేక తంటాలు పడుతున్నట్లు సమాచారం. ఓదార్పు యాత్ర చేయడమే కాకుండా ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు ఆ అధికారికి అండగా నిలుస్తామని హామీలు ఇవ్వడం చూస్తుంటే అవినీతి అక్రమాలలో వారికి ఎంత భాగస్వామ్యం ఉందో ఇట్టే అర్థమవుతుంది.

**బోరున విలపించడంతో కరిగిన కార్యదర్శుల హృదయాలు...**

**ఆ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు అనేక తంటాలు...**

**ప్రైవేట్ వ్యక్తి తో ఇంటి పన్నులు వసూళ్లు...**

**త్వవ్వే కొద్దీ బయటకు వస్తున్న అక్రమాలు.!!**

అంతటితో ఆగకుండా సదరు మండల అధికారి అక్రమాలకు పాల్పడలేదని నిరూపించేందుకు కాలి వైట్ పేపర్ల పై సంతకాలు తీసుకుని ముద్రలు వేయించుకోవడం పట్ల పలువురు కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి, మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నప్పటికీ, సిరికొండ గ్రామంలో ఓ ప్రైవేట్ వ్యక్తితో గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ఇంటి పన్నులు వసూలు చేయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఒకే బిల్లు నెంబర్లతో రెండు-మూడు రకాల రసీదు పుస్తకాలు ముద్రించి, వాటి ద్వారా గుట్టు చప్పుడు కాకుండా డబ్బులు కాజేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొంతమంది కార్యదర్శులు గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను ప్రైవేట్ అవసరాలకు అద్దెకు

2 లో..



2 లో..

# పరీక్షల సమయం



**ప్రిపరేషన్‌లో విద్యార్థులు**

**కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు**

**ఈనెల 14 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం**

**పరీక్షలు అవ్వగానే ఉన్నత చదువుల ప్రవేశ పరీక్షలు ప్రారంభం**

**ఇక జరగనున్న వరుస పరీక్షలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఇక పరీక్షల సమయం ప్రారంభమైంది. విద్యార్థులంతా పరీక్షలు రాసే మూడ్ లో ఉన్నారు. ప్రస్తుతం ఇంటరీమ్డియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. ఇంటర్ విద్యార్థులంతా మంచిగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఇంటర్ తర్వాత ఉన్నత చదువులు నిమిత్తం ప్రవేశ పరీక్షలు రాసేందుకు సమాయత్తమవుతున్నారు. ఒకవైపు ఇంటర్ పరీక్షలు జరుగుతుండగా మరోవైపు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. ఈనెల 14 నుంచి




2 లో..

# క్రీడల సామాగ్రి ఏమైనట్లో..?

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాల కింద లక్షలాది రూపాయలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలు, క్రీడా సామాగ్రి అందించినప్పటికీ, వాటి పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది. గ్రామాల్లో యువత కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టులు, కబడ్డీ మైదానాలు, మినీ క్రీడా ప్రాంగణాలు నిర్వహణ లేక పిచ్చి మొక్కలతో నిండిపోయి నిరుపయోగంగా మారాయి. క్రీడల అభివృద్ధి పేరుతో

**లక్షలు వెచ్చించినా నెరవేరని ప్రభుత్వ లక్ష్యం**

**అలంకారప్రాయంగా మారిన క్రీడా ప్రాంగణాలు**

**పిచ్చి మొక్కలతో నిండిన మైదానాలు**

**అభివృద్ధి ఆనవాళ్లు కనిపించని దుస్థితి**

**అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్న ప్రాంగణాలు**

**పర్యవేక్షణ లోపం బహిర్గతం**

**గ్రామీణ క్రీడాకారులకు అందని ప్రోత్సాహకం**

## విధులు వదిలి.. ఓదార్పు యాత్ర..!..

మొదటి పేజీ తరువాయి..

ఇచ్చి వచ్చిన మొత్తాన్ని ఖాతాల్లో జమ చేయకుండా స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నామవరం గ్రామంలో ఫాగింగ్ యంత్రాన్ని విక్రయించి డబ్బులు దుర్వినియోగం చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే గ్రామానికి పాలేరు చెరువు సమీపంలోని మరో గ్రామపంచాయతీ నుంచి సుమారు లక్ష రూపాయల విలువైన పైపులను ఉచితంగా తెప్పించి, నామవరంలో అమర్చి దాదాపు రెండు లక్షల రూపాయల బిల్లులు చూపినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై మండలానికి చెందిన కొందరు అధికారులు లీకులు ఇస్తున్నట్లు తెలుస్తుంది. అక్రమాలు పెరుగుతుండటంతో సంబంధిత అధికారి సెలవుపై వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సన్నిహిత వర్గాల సమాచారం. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పరీక్షల సమయం

మొదటి పేజీ తరువాయి..

10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 10 వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఆ తర్వాత ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 23 ఈ విద్యా సంవత్సరానికి చివరి పని దినం. ఈ నెలలోనే డిగ్రీ పరీక్షలు కూడా జరుగుతాయి. డిగ్రీ పరీక్షలు పూర్తి కాగానే విద్యార్థులు ఉన్నత చదువుల నిమిత్తం ప్రవేశ పరీక్షలకు సిద్ధం కానున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో, ఎల్.ఎల్.బి తదితర కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్షలు రాసే నిమిత్తం ప్రిపరేషన్ అవుతారు. కొందరు విద్యార్థులు కోచింగ్ లకు వెళ్తారు. మరి కొందరు ఇంటి వద్ద పుస్తకాలను చదువుకొని ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతారు. వార్షిక పరీక్షలు పూర్తి కాగానే వేసవికాలం సెలవులు ఇస్తారు. దీంతో విద్యార్థులకు సమయం ఉన్న నేపథ్యంలో ప్రవేశ పరీక్షలకు ప్రిపరేషన్ అయ్యే సమయం ఉంటుంది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఎంసెట్ ఎంట్రన్స్ రాసి ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సుల్లో సీట్లు పొందేందుకు కృషి చేస్తారు. ఇంజనీరింగ్, మెడిసిన్ సీట్లు పొందాలంటే ఎంతగానో ప్రిపరేషన్ కావాలి. కొందరి విద్యార్థులు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని తక్కువ ర్యాంకు సాధించి ప్రభుత్వ కాలేజీల్లో సీట్లు పొందేందుకు ప్రయత్నిస్తారు. డబ్బులకు వెనకాడకుండా లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటారు. ఎంసెట్, మెడిసిన్ లో సీట్లు సాధిస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన కొందరు విద్యార్థులు 5 ఇయర్స్ లా కోర్సులకు ప్రిపేర్ అవుతారు. డిగ్రీ పూర్తి చేసిన కొందరు విద్యార్థులు బీఈడీ చేసేందుకు ఎంట్రెన్స్ రాసేందుకు సిద్ధమవుతున్నారు. కోచింగ్ వెళ్లేందుకు సమాయత్తం అవుతున్నారు. బీఈడీ పూర్తి చేసిన వారు ఎం ఈ డి లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఇవే కాకుండా అగ్రికల్చర్ బీఎస్సీ, ఎంబీఏ, ఎంసీఏ, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. చదువు ప్రాధాన్యతను గుర్తించిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడాలని ఉన్నత ఆశయంతో ముందుకు సాగుతున్నారు. గురువుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ మధ్యకాలంలో ప్రకటించిన గ్రూప్ ఫలితాలలో ఎంతోమంది మంచి మార్కులు సాధించి ఉద్యోగాలను పొందారు. చదువులు పూర్తి చేసిన వారు ఉద్యోగాలు పొందేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతూ కోచింగ్ తీసుకుంటూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా వారి ఆశలు నెరవేర్చేందుకు, చదువుకున్న చదువుకు సార్థకత చేకూర్చేందుకు ఉద్యోగాలు సాధించే దిశగా శ్రమిస్తున్నారు. ఉన్నత చదువులు చదివేందుకు ఉద్యోగాలను పొందేందుకు భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కూడా ఉపయోగించు కొని అనుకున్న లక్ష్యం సాధన పై ఫోకస్ పెట్టారు. మెరిట్ లో ఉన్నత చదువులకు సంబంధించి సీట్లు సాధించాలని అదేవిధంగా మెరిట్ ప్రాతిపదికన ఉద్యోగాలను పొందాలని ఏకైక లక్ష్యంతో పుస్తకాల పురుగులుగా తయారయ్యారు. ఇక వరుస పరీక్షలు జరగ నున్నాయి. ఇంజనీరింగ్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు పలుచోట్ల నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలను పొందుతున్నారు. పెద్ద పెద్ద కంపెనీలలో ఉద్యోగాలు సాధిస్తూ జీవితంలో స్థిరపడుతున్నారు. ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చి జాబ్ మేళా నిర్వహించి మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంతోమంది ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారు.

## క్రీడల సామాగ్రి ఏమైనట్లో..?

మొదటి పేజీ తరువాయి..

ఖర్చు చేసిన నిధుల వినియోగంపై ఇప్పుడు అనుమానాలువ్యక్తమవుతున్నాయి. గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలని బృహత్తర లక్ష్యంతో క్రీడా ప్రాంగణాలకు శ్రీకారం చుట్టింది. లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిన నేడు వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 71 మండలాల పరిధిలోని 1782 గ్రామాల్లో సుమారుగా 1311 క్రీడా ప్రాంగణ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో నల్గొండ జిల్లాలో 610, సూర్యాపేట జిల్లాలో 613, యాదాద్రి భువనగిరి జిల్లాలో 473 చొప్పున క్రీడా ప్రాంగణాలను నిర్మించేందుకు అధికారులు ప్రక్రియను పూర్తి చేశారు. వీటి నిర్వహణకు నిమిత్తం సుమారుగా 700 ఎకరాల ప్రభుత్వ భూమిని సైతం అప్పట్లో సేకరించారు.

**నిర్మాణాలకే పరిమితమైన క్రీడా అభివృద్ధి...**

జిల్లాలోని అనేక గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు నిర్మించినప్పటికీ, వాటి నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. నిర్మాణాల తర్వాత క్రీడా సామాగ్రి అందించినా, వాటి వినియోగం, సంరక్షణపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఫలితంగా మైదానాలు పాడుబడి, క్రీడలకు పనికిరాని స్థితికి చేరుకున్నాయి.వాలీబాల్ కోర్టుల్లో పోస్టులు విరిగిపోవడం,నెట్లు పూర్తిగా చినిగిపోవడం,కబడ్డీ మైదానాలు పిచ్చి మొక్కలతో నిండిపోవడం తోకొన్ని చోట్ల మైదానాలు చెత్త కుప్పలుగా మారడంఇవి క్రీడల అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతున్నాయి. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆత్మకూరు, మోత్కూరు ,అడ్డగూడూరు, మోట కొండూరు,గుండాల ,ఆలేరు ,యాదగిరిగుట్ట, పోచంపల్లి ,రామన్నపేట, వలిగొండ తదితర మండలాల్లో నిర్మించిన క్రీడా ప్రాంగణాలు కేవలం బోర్డులకే పరిమితం అయ్యాయే తప్ప ఏ ఒక్క క్రీడాకారునికి ఉపయోగకరంగా తీర్చిదిద్దలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**లక్షలు ఖర్చు లు చేసిన నెరవేరని లక్ష్యం....**

ప్రభుత్వం గ్రామీణ యువతకు క్రీడలపై ఆసక్తి పెంచేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. ప్రతి గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అమలు దశలో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.క్రీడా సామాగ్రి అందించిన తర్వాత ఎవరూ పరిశీలన చేయలేదు.గ్రామపంచాయతీలు, క్రీడా శాఖ మధ్య సమన్వయం లేదు.నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించలేదు.క్రీడా ప్రాంగణాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇది ఇలా ఉండగా గతంలో పంపిణీ చేసిన స్పోర్ట్స్ కిట్స్ లో మేజరింగ్ టేపు 1, డిస్కస్ 1, 2 కిలోలు, టెన్నికాయిట్ రింగులు 6, స్కిప్పింగ్ రోప్స్ 6, ప్లాస్టిక్ విజిల్స్ 3, స్టాప్ అండ్ గో వాచెస్ 1, సింథటిక్ వాలీబాల్ 1, నెట్ 1, సైకిల్ పంపు, బిగ్ సైజ్ (ఫుట్ పంపు) 1 ఉంటాయి. డంబెల్స్ మూడు సెట్లు, టీషర్టు75, క్రికెట్ బ్యాట్ నం.5, బ్యాటింగ్ గ్లౌజులు ఒక జత, లెగ్ ప్యాడ్లు రెండు జత లు, వికెట్ కీపింగ్ లెగ్ గార్డు ప్యాడ్ ఒక జత,స్టంప్స్ సెట్ 2 జతలు,, ప్రాక్టీ కల్ బాల్స్6, ఆర్మ్ డ్ గార్డ్ లు 2, క్రికెట్ కిట్ బ్యాగ్ 1 ఉన్నాయి.

**అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారిన ప్రాంగణాలు..**

నిర్వహణ లేకపోవడంతో కొన్ని క్రీడా ప్రాంగణాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. రాత్రివేళల్లో మద్యం సేవించడం, అనుమానాస్పద వ్యక్తుల సంచారం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ప్రజల్లో భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయి.

**గ్రామీణ క్రీడాకారుల భవిష్యత్తు అంధకారం....**

గ్రామాల్లో ఎంతో ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ, సరైన మౌలిక సదుపాయాలులేకవారువెనుకబడుతున్నారు. సరైన మైదానం, శిక్షణ ఉంటే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉన్న యువత ప్రస్తుతం అవకాశాలు లేక నిరాశలో ఉన్నారు.మైదానం ఉన్నా ఉపయోగించలేని పరిస్థితి ఉంది. శుభ్రం చేసి సామాగ్రి ఇస్తే మేము క్రీడల్లో రాణించగలమని పలురు క్రీడాకారులు వాపోతున్నారు.నిరుపయోగంగా మారిన క్రీడా ప్రాంగణాలను పునరుద్ధరించాలని,పిచ్చి మొక్కలను తొలగించి మైదానాలను శుభ్రం చేసికొత్త క్రీడా సామాగ్రి అందించడం తో పాటుగ్రామస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.క్రీడల అభివృద్ధి పేరుతో ఖర్చు చేసిన లక్షలు ఎక్కడికి పోయాయి..?నిర్మించిన ప్రాంగణాలు ఎందుకు పాడయ్యాయి..?నిర్వహణ బాధ్యత ఎవరిది..?ఈ ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి న సమయం వచ్చింది.గ్రామీణ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి క్రీడా ప్రాంగణాలను పునరుద్ధరించాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఆమనగల్లు జాతరలో అపశృతి...

వేములపల్లి, మార్చి 04(ప్రభాతవార్త)

ఆమనగల్లు గ్రామంలో గత ఐదు రోజులుగానిర్వహిస్తున్న పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో అపశృతి చేటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలంలో ని ఆమనగల్లు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం జాతర లో,4వ తారీఖున బుధవారం,తెల్ల వారుజామున నిర్వహించే అగ్ని గుండాల ప్రవేశం వేడుకలలో భక్తులు అగ్ని గుండాలు దాటే క్రమంలో ఒక్కసారి గా, స్వల్ప తోపులట జరగగా దాదాపు 11మంది భక్తులు అగ్ని గుండంలో పడిపోగా, మాడుగులపల్లి, వేములపల్లి ఎస్ ఐ లు క్రిష్ణయ్య, వెంకటేశ్వర్లు చాక చక్యంగావ్యవహరించిన భక్తులను కాపాడినటుల్లు తెలిపారు. బాధితులు సింగం వినోద, వట్టె జానయ్య, పెద్ది సాయి, ఉత్తేర కృష్ణ లు స్వల్ప గాయలతో సూర్యాపేట ఆసుపత్రి లో చేరారాని, భక్తులలో ఎక్కువ మంది భీమవరం, పాముల పాడు గ్రామాలకు చెందిన వారాని అందులో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు.

## సంక్షేమ హాస్టళ్లలో ఫేసియల్ రికగ్నిషన్ హాజరు విధానం ప్రారంభం

**విద్యార్థులు , సిబ్బంది హాజరు ఇకపై యాప్ ద్వారానే**

**కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త




జిల్లాలోని 85 వివిధ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు , సిబ్బంది హాజరును ఆధునిక సాంకేతికత ద్వారా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, మైనార్టీ వెల్ఫేర్ హాస్టళ్లు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీ తదితర హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు , సిబ్బంది తప్పనిసరిగా ఫేసియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా తమ హాజరును నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ విధానంతో విద్యార్థుల హాజరు శాతం ఖచ్చితంగా నమోదు కావడమే కాకుండా, సిబ్బంది అటెండెన్స్ కూడా పారదర్శకంగా ధ్రువీకరించబడుతుందని కలెక్టర్ వివరించారు.అధునాతన సాంకేతికత వినియోగంతో హాస్టళ్లలో హాజరు వ్యవస్థలో పారదర్శకత, క్రమబద్ధత పెరుగుతుందని, ఎలాంటి అక్రమాలు, గైర్హాజరు సమస్యలకు చెక్ పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

## ఇద్దరికీ తీవ్ర గాయాలు

మునగాల ,మార్చి 4, ప్రభాతవార్త

:రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని ఆకుపాముల శివారులో చోటుచేసుకుంది. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి హైదరాబాదు వెళుతున్న షిఫ్ట్ డిజైర్ కార్ ఆకు పాముల వద్దకు రాగానే అదుపుతప్పి పక్కనే ఉన్నటువంటి మైలురాయికి ఢీకొట్టడంతో కారు నడుపుతున్న డ్రైవర్ కిన్నెర దావీదు ( 26) అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన తోపాటు కారు లో ప్రయాణిస్తున్న కొండ్రు వంశీ ( 28 ) అక్కడికక్కడే మృతి చెందారు. తోపాటు కార్ లో ఉన్న వీధితో పాటు కారులో ఉన్న వీరితోపాటు కారులో ఉన్న మరో ఇద్దరికి తీవ్ర గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరు అనంతగిరి మండలం మొగలాయి కోట లో అనారోగ్యంతో మృతి చెందిన కిన్నెర పుల్లయ్య దహన సంస్కారాలకు వెడుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన ఇరువురు మొగలాయకోటకు చెందిన వారిని మీరు హైదరాబాదులో ప్రైవేటు మెకానికల్ వర్కులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ మేరకు కేసు



నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి

చిట్యాల రూరల్, మార్చి 04, ప్రభాతవార్త

:ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఎనిమిదేళ్లుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న చింతల బ్రహ్మయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం ఆపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి వారు హాజరై బ్రహ్మయ్య దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి



విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించారని పేర్కొన్నారు. జాతీయ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విద్యార్థులను తీర్చిదిద్దుతూ పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారని గుర్తుచేసుకున్నారు. అంతే కాకుండా విద్యార్థుల్లో దాగివున్న సాంస్కృతిక కళా ప్రతిభను వెలికితీసి వారిని ముందంజలో నిలిపారని ఆయన అంకితభావంతో అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. కుటుంబ సభ్యులతో కలిసి శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచులు మర్రి జలంధర్ రెడ్డి, కందిమల్ల శిశుపాల్ రెడ్డి నాయకులు, గ్రామస్తులు కామినేని దుర్గాకుమార్, తాటి చంద్రమౌళి, ఆవుల జానయ్య, నీలకంఠం నరేష్, చేకూరి గణేష్, ఏర్పుల నరసింహ, జెల్లా ప్రశాంత్, ఏర్పుల యాదయ్య, హరీష్ రెడ్డి, గుండెబోయిన నరసింహ, ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, కైలాసం, లచ్చిరెడ్డి యశోదర, విజయలక్ష్మి, యాదగిరి రెడ్డి, రాధా, రవీందర్, వెంకటేశం, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

# వెలిమినేడులో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చిట్యాల రూరల్, మార్చి 04, ప్రభాతవార్త

:చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వేశధారణలు వేసుకొని తమ బాధ్యతలు సమర్థవంతంగా చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా కె. దీక్షిత, కలెక్టర్‌గా వైష్ణవి, ఆర్జేడీగా లౌకిక, డీఈవోగా మహేశ్వరి, ఎంఈవోగా ధనలక్ష్మి తమ పాత్రలను చక్కగా పోషించి ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులుగా మారిన పలువురు విద్యార్థులు పాఠాలను స్పష్టంగా బోధించి మైమరిపించారు. అధికారులు,



ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన పలువురు విద్యార్థులు పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులతో కలిసి బహుమతులు అందజేసి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించేందుకు స్వపరిపాలన దినోత్సవం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మతల్లి నూతన దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

చండూరు,మార్చి4,ప్రభాతవార్త:

చండూరు మండలంలో గల బంగారుగడ్డ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేయనున్న శ్రీకనకదుర్గమ్మ దేవి ఆలయ నిర్మాణానికి బుధవారం వేద మంత్రోత్స చరణాల నడుమ శంకుస్థాపన కార్యక్రమం చేశారు.ఆలయ ప్రాంగణంలో వేద పండితులు యాగాలను నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ సుంకరి చెన్నయ్యగౌడ్,ప్రధాన



కార్యదర్శి పల్లె యాదయ్యగౌడ్,కోశాధికారి ఇ రిగి గురునాథం,గ్రామ సర్పంచ్ బోయపల్లి సునీత శ్రీనివాసులు,మాజీ సర్పంచులు బోయపల్లి జంగయ్య,పల్లె వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ పల్లె వెంకన్నగౌడ్,తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ బోయపల్లి రాములుగౌడ్,బోయపల్లి శివలింగయ్య,బోయపల్లి సైదులు, శీను, అరుణ్,రమేష్,నాగార్జున,నరసింహ,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## డ్రైవర్లు నిర్లక్ష్యంగానే రోడ్డు ప్రమాదాలు

మునగాల ,మార్చి 4, ప్రభాతవార్త



:డ్రైవర్ల నిర్లక్షయంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ నరసింహ అన్నారు. మండల పరిధిలోని ఆకుపాముల లో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనాలు నడిపే వాహనదారులు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. అవగాహన లోపం మితిమీరిన వేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. సీట్ బెల్టు పెట్టుకోపోవడం కారణంగా డ్రైవర్ మృతి చెందినట్లు తెలిపారు. వాహనదారులు పరిమితికి మించి వేగంగా నడపరాదన్నారు. జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలు నిర్లక్షయం కారణం, వాహనాదారుల తొందరపాటు వల్ల జరుగుతున్నాయన్నారు. వాహన డ్రైవర్లకు భద్రతా నియమాలు పై అవగాహన సదస్సులు నిర్వహించాలని సిఐ రామకృష్ణారెడ్డికి ఆదేశించారు. ఆయన వెంట ఎస్సై ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం వేడుకలు



చిట్యాల రూరల్, మార్చ్ 04, ప్రభాతవార్త :

చిట్యాల మండలం బొంగోనిచెర్వు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా, ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయుల వేషధారణతో తరగతులకు హాజరై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమ ప్రతిభను చాటుకున్నారు. మరికొందరు అధికారులు, సిబ్బంది వేషధారణలో విధులు నిర్వర్తిస్తూ పాఠశాల పరిపాలనను ప్రతిబింబించారు. తరగతుల పర్యవేక్షణ, హాజరు పరిశీలన, క్రమశిక్షణ నిర్వహణ వంటి అంశాల్లో చురుకుగా వ్యవహరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కట్ట ఆశయ్య ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సొంత డబ్బులతో కొనుగోలు చేసిన బహుమతులను అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామిడి సాయికృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు చంద్రకళ, సంధ్య, అంగన్వాడీ టీచర్ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

చండూరు రూరల్,మార్చి4,ప్రభాతవార్త:



చండూరు మండలంలో గల బంగారుగడ్డ గ్రామంలోని శ్రీ కంం౦వ హేశ్వర స్వామి దేవాలయం కు నూతనంగా ఎన్నికైన పనస రమేష్‌ను,అదేవిధంగా శ్రీ కనకదుర్గమ్మతల్లి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులను తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ ధర్మకర్త బోయపల్లి రాములుగౌడ్ బుధవారం ప్రసాదాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సుంకరి చెన్నయ్యగౌడ్,పల్లె యాదయ్య,ఇరిగి గురునాథం, బోయపల్లి దాసు, బోయపల్లి శీను,సుంకరి యాదయ్య,మాధగోని అరుణ్,పల్లె నరసింహ,బోయపల్లి సైదులు, జక్కలి పరమేశ,పల్లె శీను,ఇరిగి రాజు,బోయపల్లి లింగయ్య,ఇరిగి నరసింహ,కొండ్రెడ్డి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

నడిగూడెం, మార్చి 4, ప్రభాతవార్త

:మండలంలోని ఎక్లాస్ఖాన్పేట్ తండా గ్రామంలో ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకట రమణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత, గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన జాగ్రత్తలు, తల్లిపాల ప్రాముఖ్యత, తల్లిశిశు సంరక్షణ వంటి ముఖ్య అంశాలపై చర్చించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత శుభ్రత, సమతుల ఆహారం సమయానుకూల టీకాల అవసరంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్స్) అమలు విధానం, విద్యార్థుల నమోదు పెంపు,



హాజరు శాతం పెంపు మరియు విద్యా నాణ్యత మెరుగుదల వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని తల్లిదండ్రులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు లబ్ధిదారులకు బలామృతం పాల ప్యాకెట్లు అందించారు. సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి విద్య ఆరోగ్యం రెండు ప్రధాన స్తంభాలని తెలిపారు. ప్రతి గర్భిణీ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అత్యుత్తమమైన సహజమైన ఆహారం అని పేర్కొంటూ, ప్రతి తల్లి కనీసం ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలను అందించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం పిల్లల విద్య ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఆరోగ్యకరమైన, శుభ్రమైన విద్యా అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పరచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం భాస్కర్, అంగన్వాడీ టీచర్ వాంకడోతు బుజ్జి, ఆయమ్మ లావుడ్య భద్రమ్మ, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.




## పౌష్టికాహారం అందించాలి



నడిగూడెం, మార్చి 4, ప్రభాతవార్త:

మండలంలోని చెన్నకేశపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ తనిఖీ చేశారు. అంగన్వాడీ సెంటర్లో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం పంపిణీ చేయాలని సూచించారు. గర్భిణీలకు అందించే పాలు గుడ్లు పౌష్టికాహారం పట్ల ఆరా తీశారు. గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రం లో సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం అంగన్వాడీ పిల్లలు, గర్భిణీల తో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. పిల్లలు మంచిగా చదువు కొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పప్పుల భాగ్యమ్మ, అంగన్వాడి పిల్లలు గర్భిణీ లు పాల్గొన్నారు.

# కోదాడ నియోజక వర్గాన్ని వ్యవసాయంలో అగ్రగామిగా నిలుపుతాం.

**రెడ్లకుంట ఎత్తిపోతల ప్రాజెక్టును మే నెల చివరి వరకు పూర్తి చేయాలి. నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

. కోదాడ, మార్చి 4, ప్రభాతవార్త:

రెడ్లకుంట ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులలో వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడవద్దని, మే నెల చివరి వరకు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పాలేరు వాగుపై రెడ్లకుంట వద్ద నిర్మిస్తున్న రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను అధికారులతో, కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాల ప్రజలకు మేలు చేసేందుకే ప్రజా ప్రభుత్వం



ఆధ్వర్యంలో నియోజక వర్గంలో పలు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల ప్రాజెక్టులు చేపట్టామని, రెడ్ల కుంట వద్ద రూ.14 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామని, ఈ పథకం ద్వారా నల్లబండగూడెం, కాపుగల్లు, రెడ్ల కుంట పరిధిలో 4,500 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అలాగే గ్రామాలలో త్రాగునీరు కూడ అందించడం జరుగుతుందని, ప్రాజెక్టు భూసేకరణ నిమిత్తం 3 ఎకరాల 39 కుంటల భూమి సేకరించి రైతులకు 2 కోట్లు చెల్లించనైనదని, ఈ ఖరీఫ్ సీజన్లో దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో అత్యధిక వరి పంట పండి రికార్డ్స్ సృష్టించినదన్నారు. మొత్తం 72 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండినదని, రైతుల నుండి కొనుగోలు, బోనస్ మొత్తము కలిపి రూ.19,800 కోట్లు చెల్లించామని, రాజకీయాలకు అతీతంగా కోదాడ, హుజుర్నగర్ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ, రమేష్, ఆర్డిఓ సూర్య నారాయణ, నీటిపారుదల అధికారులు, కాంట్రాక్టర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

నడిగూడెం, మార్చి 4, ప్రభాతవార్త



:మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన రేఖా లక్ష్మమ్మ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం తెలిపారు. బుధవారం మృతురాలి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి తీరని లోటు అన్నారు. నాయకులు పోటు ప్రసాద్, వెంకన్న, నాగేశ్వరరావు, నారాయణ, పాపారావు, సత్యం, నరేష్ తదితరులు సంతాపం తెలిపారు.

# సర్పంచ్ సుందరయ్య జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, మార్చి 04, ప్రభాతవార్త

మండలంలోని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ఎమ్మెల్యే వేముల వీరేశంను బుధవారం నకిరేకల్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన ఆశీర్వాదం తీసుకున్నారు. వీరేశం దీవించి, ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అ పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానిం చారు. కేకు కోయించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో, గ్రామాభివృద్ధిలో చురుకుగా ఉంటూ, మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు. అనంతరం నార్కట్ పల్లిలోని ఆదరణ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించడంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. వృద్ధులు సర్పంచ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, నిండు నూరేళ్లు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు. అంతకుముందు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ సీతారా మాంజనేయ సహిత అంబికా జగదీశ్వరాల యంలో స్వామి, అమ్మవారిని పార్టీ



శ్రేణులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు బోగ మహేష్ స్వామివారి ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం, బెల్లంకొండ రఘు, దేశపాక మధు, పల్లపు ప్రశాంత్, వలిగొండ సోమయ్య, ఎడ్ల శ్రీశైలం, పొలిమేర శంకర్, సామాజిక కార్యకర్త పొలిమేర దశరథ, కోడి జీవన్, పరమేష్, కిరణ్, శేఖర్, నరేందర్ తదితరులు

## యుఎన్ఓ జోక్యం చేసుకొని యుద్ధాన్ని ఆపాలి.

కోదాడ, మార్చి 4, ప్రభాతవార్త:




ఇరాన్ పై ఇజ్రాయిల్ బాంబులదాడిలో 165 మంది చిన్నారుల దుర్మరణానికి నిరసనగా పట్టణంలోని తేజా టాలెంట్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. యుఎన్ఓ జోక్యం చేసుకొని యుద్ధాన్ని ఆపాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జానకిరామయ్య మాట్లాడుతూ యుద్ధాలతో దేశాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రపంచ శాంతి కోసం దోహదపడాల్సిన అమెరికా యుద్ధాన్ని ప్రేరేపిస్తుందన్నారు. యుద్ధంలో చిన్నారుల జీవితాలు చిదిమి వేయబడిన దుర్ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేస్తుందన్నారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా యు.ఎన్.ఓ జోక్యం చేసుకొని యుద్ధం నిలువరించేందుకు ప్రపంచ దేశాలు కృషి చేయాలన్నారు. ఈ నిరసన ర్యాలీలో పాఠశాల సెక్రటరీ సంతోష్ కుమార్, ప్రిన్సిపల్ సోమా నాయక్, ఇన్చార్జి రామ్మూర్తి, నవ్య, రేణుక, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపూర్లో బెల్ట్ షాపులపై కఠిన నిర్ణయం

చిట్యాల రూరల్, మార్చి 04, ప్రభాతవార్త :

ఏపూర్ గ్రామంలో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై గ్రామపంచాయితీ పాలకవర్గం కఠిన నిర్ణయం తీసుకుంది. గ్రామంలో గత కొంతకాలంగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలుగడంతో పాటు మహిళలు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు గ్రామస్తులు, మహిళలు, యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో నిర్వహించిన గ్రామపంచాయితీ సమావేశంలో తీర్మానం చేసి, గ్రామ పరిధిలో ఉన్న అన్ని బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ బెల్టుషాపుల నిర్వాహకులకు బుధవారం అధికారికంగా నోటీసులు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయితీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఎవరైనా గ్రామపంచాయితీ తీసుకున్న నిర్ణయాన్ని ఉల్లంఘించినచో వారిపై చట్టపరమైన చర్యలు



తప్పవని స్పష్టం చేశారు. గ్రామంలో శాంతి, భద్రతలు కాపాడడం మన అందరి బాధ్యత అని, వీటితో పాటు మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పాలకవర్గం, బెల్టుషాపుల నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంస్కృతిని వీడని భీమ్లాతండా గిరిజనులు

మర్రిగూడ మార్చి 4 ప్రభాతవార్త

తరతరాలుగా వస్తున్న తాత ముత్తాతల సంస్కృతిని వీడకుండా నేటి వరకు కూడా సాంప్రదాయ పద్ధతిలో తమ పండుగలను జరుపుకోవడంలో మర్రిగూడ మండలం కమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భీమ్లా తండా గిరిజనులు హోలీ పండుగను ఆనవాయితీగా బంధుమిత్రులతో పంచుకుంటున్నారు. హోలీ పండుగ సందర్భంగా గ్రామంలో 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన రామావత్ నందానాయక్ వారసత్వం భీమ్లా పేరు పై గ్రామంలో గత మూడు రోజులుగా హోలీ పండుగ కామ దహనం వంటి కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ రమావత్ విజయ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హోలీ బాలే పేరుతో మంగళవారం రాత్రి కామదహనంలో సాంప్రదాయ నృత్య పాటలు ఆటలతో



అలరించారు. కామ దహనంలో ప్రతి ఒక్కరూ నవధాన్యాలతో ప్రత్యేక పూజలను చేశారు. మద్దిగేరియా పూజారి నితిన్ పాల్గొని సాంప్రదాయ దుస్తులతో ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమాలను ప్రతి ఐదు నుండి తొమ్మిది సంవత్సరముల మధ్య ఈ పండుగను జరుపుకుంటామని సర్పంచ్ తెలిపారు. 150 సంవత్సరాల క్రితం రెండు కుటుంబాలతో ప్రారంభమైన భీమ్లా తండా గ్రామం నేడు 80 కుటుంబాలు 375 మంది తో భీమ్లా తండా



పటిష్టంగా సాంప్రదాయం గా తమ సంస్కృతి ప్రకారంగా పండుగ జరుపుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిక్షం, విజయ్, రమేష్, విమల గోవర్ధన్, భగ్న, జమ్మల కిషన్, తదితరులు పాల్గొని బంధుమిత్రుల సంబంధితలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు.




## నూతన ఎంఈఓ శారదకు సన్మానం



మర్రిగూడ మార్చి 4 ప్రభాతవార్త

నూతనంగా మర్రిగూడ ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన శారదను పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మాన బాలరాజు, భాగ్యలక్ష్మి, హైమావతి, రఘు, బిక్షం, స్వరాజ్యం, అంజయ్య, సిరాజ్, గంగభవాని, లింగస్వామి, రాజు, పాల్గొన్నారు.

## పద్మారెడ్డికి ఘన నివాళులు



కట్టంగూర్, మార్చి 4, ప్రభాతవార్త,

స్వాతంత్ర్య సమరయోధుడు గోదల పద్మారెడ్డి 34వ వర్ధంతి వేడుకలను మండలంలోని పందెనపల్లి గ్రామంలో బుధవారం కుటుంబ సభ్యుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి గోదల పద్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మావతి రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం చిన్నారులకు, వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గద్దపాటి వీరేందర్, మాజీ సర్పంచ్ గద్దపాటి సీతమ్మ రాములు, నాయకులు గోదల అంజిరెడ్డి, కట్కూరి లక్ష్మమ్మ, మల్లమ్మ, గజ్జి లక్ష్మమ్మ, సంకటి నర్సింహ్మా, కృష్ణారెడ్డి, నంద్యాల శేఖర్ రెడ్డి, బట్టు ముత్తయ్య, నిమ్మనగోటి వెంకన్న, గద్దపాటి వసుమతి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు ఊట్కూరి లింగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టెంకాయల విక్రయ హక్కుకు బహిరంగ వేలం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 04

నార్కట్పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో ఉన్న శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయం గట్టు క్రింద టెంకాయలు అమ్ముకొను హక్కును 202627 సంవత్సరానికి బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు గ్రామ పంచాయతి కార్యాలయం ప్రకటించింది. ఈ వేలం మార్చి 5, 2026 గురువారం ఉదయం 10.30 గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయంలో నిర్వహించబడుతుంది. మార్చి 18, 2026 నుండి మార్చి 17, 2027 వరకు ఒక సంవత్సర కాలానికి ఈ హక్కు వర్తిస్తుంది. ఆసక్తి గల వారు రూ.3 లక్షలు డిపాజిట్‌గా ముందుగా చెల్లించి వేలంలో పాల్గొనాలి. వేలంలో మొదటి పాటదారుడు 48 గంటలలోపు మొత్తం నగదు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించని పక్షంలో డిపాజిట్ రద్దు చేయబడుతూ రెండవ పాటదారునికి అవకాశం కల్పించబడుతుంది. వేలం షరతులు ముందుగానే పంచాయతి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని గ్రామ పంచాయతి కార్యదర్శి నన్నూరు రవీందర్ రెడ్డి తెలిపారు. ఎటువంటి కారణం తెలుపకుండానే వేలాన్ని వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతికి పూర్తి అధికారం ఉందని సర్పంచ్ నేతకాని కృష్ణయ్య వెల్లడించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



కట్టంగూర్, మార్చి 4, ప్రభాతవార్త,

కట్టంగూర్ మండల పరిధిలోని అయిటిపాముల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా నిలబెట్టడమే తన లక్ష్యమని సర్పంచ్ బెల్లి సుధాకర్ స్పష్టం చేశారు. వేసవి కాలం సమీపిస్తుండటంతో గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ బుధవారం తెలిపారు. నీటి వనరులను మెరుగుపరచడంతో పాటు, సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడమే తమ ప్రాధాన్యత అని ఆయన వెల్లడించారు. గ్రామస్తుల సహకారం, నాయకుల సమన్వయంతో ఐటి పాముల రూపురేఖలు మారుస్తామని సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు. మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నల్లమాద సైదులు, ప్రభాకర్, జానయ్య పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు కఠిన చర్యలు : డీఆర్డీఓ పీడీ



చిట్యాల, మార్చి 4, ప్రభాతవార్త

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్డీఓ పీడీ శేఖర్రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో 2024 మార్చి నుంచి 2025 ఏప్రిల్ వరకు మండలంలో అమలైన ఉపాధి హామీ పనులపై బుధవారం నిర్వహించిన ఓపెన్ ఫోరంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రూ రెండు కోట్ల 37 లక్షల విలువైన పనులు చేపట్టినట్లు వెల్లడించారు. పనుల అమలుపై నిర్వహించిన ఆడిట్‌లో కొన్ని లోపాలు బయటపడ్డాయి. తగిన సంతకాలు లేకుండా సుమారు రూ 33 వేల మేర కూలీలకు చెల్లింపులు జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ అంశంపై సంబంధిత అధికారులను వివరణ కోరామని చెప్పారు. పీడీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పనులు కోరిన అర్హులైన ప్రతి వ్యక్తికి వెంటనే ఉపాధి కల్పించాలని, జాబ్ కార్డులు లేని వారికి తక్షణం జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అమలు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి చకిలం వేణుగోపాల్, అంబుడ్స్మెన్ గోరి మహ్మద్, క్యూసీ ఫజియోద్దిన్, ఎంపీడీవో సూపరిండెంట్ మనోహర్ ,ఎంపీఓ కోటేష్, ఏపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి... .విద్యుత్ బిల్లింగ్ వర్కర్ల ధర్నా



కొండమల్లేపల్లి, మార్చి4, ప్రభాతవార్త:

దేవరకొండ డివిజన్ పరిధిలో మీటర్ రీడర్ కార్మికులుగా గత 20 సంవత్సరాలుగా ఇంటింటికి తిరిగి బిల్లింగ్ తీస్తున్నామని, కాగా తమపై అధికారుల ఒత్తిడి అధికంగా ఉందని, చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని దీనివల్ల తాము సరిగ్గా విధులు నిర్వహించలేకపోతున్నామని విద్యుత్ మీటర్ రీడర్ వర్కర్లు ఆరోపించారు. బుధవారం కొండ మల్లేపల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 11 అమలు చేయాలని, కనీస వేతనం, ఐటిఐ చదువుకున్న వ్యక్తులకు సబ్ స్టేషన్‌లో ఉద్యోగం కల్పించాలని, ఆపరేటర్లుగా 30రోజులకు పనిదినాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ రెగ్యులర్‌గా యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తూ, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఈ విషయాన్ని ఎన్నో మార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు సమర్పించిన స్పందించడం లేదని దీంతో సమ్మెకు దిగినట్టు వారు వెల్లడించారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు విధులు నిర్వహించబోమని తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి డివిజనల్ విద్యుత్ సంస్థ మీటర్ రీడర్ వర్కర్స్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కుక్కర్ బహుకరణ

కట్టంగూర్, మార్చి 4, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రానికి 12 వ వార్డు సభ్యురాలు మైనం ఉమా అంబేద్కర్ వంట కుక్కర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్ వార్డు సభ్యురాలును అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ముక్కాముల మంగమ్మ, ఆయా మేకల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కనకదుర్గ దేవాలయ 23వ వార్షికోత్సవం

**చిట్యాల, మార్చి 4, ప్రభాతవా**

స్థానిక శ్రీ కనకదుర్గ దేవాలయ 23వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఆలయ చైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మొదటినుంచి ఎంతో కృషి చేస్తున్నానని తెలిపారు. ఆలయాన్ని మరింతగా విస్తరించేందుకు నిధులు సాధిస్తానని తెలిపారు. అర్చకులు వాసుదేవ శర్మ



ఆచార్యత్వంలో అమ్మవారికి పంచామృతాలతో క్షీరాభిషేకము గణపతి పూజ దుర్గా దుర్గా హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, కౌన్సిలర్లు బొబ్బల సందీప రామ్ రెడ్డి, కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, నాగిళ్ల సుధాకర్, ఎస్కే నజీమా, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాస్, సర్పంచులు కాటం వెంకటేశం, ఆవుల సుందర్, పాటీ మాధవరెడ్డి, పాటి నర్సిరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, పిశాటి బీష్మారెడ్డి, బెల్లి సత్తయ్య గాలి యాదగిరి, దేశపాక రాజేష్, జిట్ట రవి, పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి, మెట్టు మనోహర్, దేవాలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, అర్చకులు గోవిందు శర్మ దుర్గేష్ శర్మ, శుభం శర్మ తదితరులు ఉన్నారు.

# ఏం ఎల్ ఏ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

**చిట్యాల, మార్చి 4, ప్రభాతవార్త**

నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మున్సిపల్ చైర్మన్ పందిరి గీత పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశంపై సోషల్ మీడియాలో చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. చిట్యాల మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వరుస ఎన్నికల్లో ఓటములు ఎదుర్కొంటూ తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు మాజీ ఎమ్మెల్యే నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో అనేక శిలాఫలకాలు అలంకార ప్రాయంగా



మిగిలిపోయాయని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఒక్క ఓటుతో గెలిచినా, ఎక్కువ మెజారిటీతో గెలిచినా అది గెలుపేనని స్పష్టం చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి చట్టాలపై అవగాహనతో మాట్లాడాల్సిందిపోయి, గెలిచిన ప్రజాప్రతినిధులను తక్కువ చేసి మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ చిట్యాల మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను మహిళలకు కేటాయించడం ఆయన మహిళా సాధికారతకు కట్టుబాటుని సూచిస్తుందని తెలిపారు. ఇలాంటి నాయకుడిపై ఆధారరహిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరుకోబోరని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు పాటి నర్సిరెడ్డి, పాటి మాధవరెడ్డి, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, కుక్కల శ్రీలత, మునగాల సందీప రామ్ రెడ్డి, దేశపాక రాజేష్, గాలి లింగయ్య, బెల్లి సత్తయ్య , మెట్టు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**చిట్యాల, మార్చి 4, ప్రభాతవా**

శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం ఆలయ నిర్మాణం 23 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు, వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ బొబ్బలి పాండు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మూడ సుదర్శన్, మూడ వెంకటాద్రి, బొబ్బలి శివశంకర్ రెడ్డి, బొబ్బలి రామ్ రెడ్డి, పోల నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు. ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి కొనసాగిస్తామని దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

## ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు కఠిన చర్యలు



**.చిట్యాల, మార్చి 4, ప్రభాతవార్త**

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్డీఓ పీడీ శేఖర్రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో 2024 మార్చి నుంచి 2025 ఏప్రిల్ వరకు మండలంలో అమలైన ఉపాధి హామీ పనులపై బుధవారం నిర్వహించిన ఓపెన్ ఫోరంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రూ.1 కోటి 35 లక్షల విలువైన పనులు చేపట్టినట్లు వెల్లడించారు. పనుల అమలుపై నిర్వహించిన ఆడిట్‌లో కొన్ని లోపాలు బయటపడ్డాయి. తగిన సంతకాలు లేకుండా సుమారు రూ 33 వేల మేర కూలీలకు చెల్లింపులు జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ అంశంపై సంబంధిత అధికారులను వివరణ కోరామని చెప్పారు. పీడీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పనులు కోరిన అర్హులైన ప్రతి వ్యక్తికి వెంటనే ఉపాధి కల్పించాలని, జాబ్ కార్డులు లేని వారికి తక్షణం జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అమలు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి చకిలం వేణుగోపాల్, అంబుడ్స్మెన్ గోరి మహ్మద్, క్యూసీ ఫజియోద్దిన్, ఎంపీడీవో సూపరిండెంట్ మనోహర్ ,ఎంపీఓ కోటేష్, ఏపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి కళ్యాణం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 04**

మండలంలోని అక్కని పల్లి గ్రామంలో ఉన్నటువంటి కొలువై ఉన్నటువంటి శ్రీ సాలగ్రామ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహింపబడుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా అక్కినేపల్లి సాలగ్రామ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమాన్ని కారంపూడి చెన్న కృష్ణమాచార్యులు ప్రధానార్చకులుగా నిర్వహించారు.అర్చకబృందం వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారి కళ్యాణం సంప్రదాయబద్ధంగా జరిగి, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

## కామర్స్ విద్యార్థులకు జనరేషన్ స్కీం పై అవగాహన



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 04**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ కనెక్ట్ మరియు ర్యాంప్ ఇడిసి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ స్కీం పై 25 మంది కామర్స్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పథకం యొక్క ప్రధాన ఉద్దేశాలు, అర్హతలు, బ్యాంకు రుణం సబ్సిడీ దరఖాస్తు విధానం విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవి, ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ కనెక్ట్ డైరెక్టర్ డా జక్కా సురేష్ రెడ్డి, ఈ డి సి మేనేజర్ ప్రభాకర్ రెడ్డి , అసిస్టెంట్ మేనేజర్ -లార్షవర్ధన్, పి. మల్లేష్, డాన్ ఫౌండేషన్ ప్రతినిధి ఉయ్యాల శివ, మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజినెస్ మేనేజ్మెంట్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుల నియామకం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 04**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ నూతన సభ్యులను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆధ్వర్యంలో సిలబస్ కూర్పు, పరీక్షల నిర్వహణ విధానం మూల్యాంకన విధానం, వంటి అంశాలను చర్చించి ఆమోదం జరుగుతుంది. బి ఓ ఎస్ సభ్యులుగా ఆచార్య అలువాల రవి, డా జక్క సురేష్ రెడ్డి,డా శ్వేత, డా వీ అనురాధ, మెంబర్ కన్వీనర్ గా డా లక్ష్మీప్రభ, ఎక్స్టర్నల్ సభ్యులుగా శ్రీ వాస్తవ అపర్ణ , ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి లను నియమించారు. ఈ నియామకం రెండేళ్ల పాటు అమలులో ఉండి విభాగ పురోగతికి సేవలందించనున్నారు.

## మృతుని కుటుంబానికి సంతాపం తెలిపిన నాయకులు



**నార్కెట్పల్లి ప్రభాతవార్త మార్చ్04**

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిక్కుల వెంకటయ్య దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా, గ్రామానికి చెందిన నాయకులు చిక్కుళ్ళ రాములు, ఎల్లెందుల నవీన్, చిక్కుల శివ (గడ్డమీది), చిక్కుల శంకరయ్య (పెద్దులు) పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.తమ వంతు సహాయంగా వారికి నిత్యవసర సరుకులను అందజేశారు. వారి సహకారానికి, వెంకటయ్య కుమారుడు చిక్కుల మహేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## పరీక్షా సమాచారం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చే 04**

నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి కట్టంగూర్ టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఐపీఈ మార్చి-2026 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడుతున్నాయి. ఐపీఈ మార్చి-2026 వార్షిక పరీక్షలలో భాగంగా ఈ రోజు పరీక్షా కేంద్రానికి మొత్తం 267 మంది విద్యార్థులు కేటాయించబడగా, అందులో 263 మంది హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. పరీక్షలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగినట్లు కేంద్రాధికారులు వెల్లడించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని తెలిపారు.

# 6 న నల్గొండలో ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశం

హాజరుకానున్న ఉమ్మడి జిల్లా మంత్రులు

, ప్రజా ప్రతినిధులు, అధికారులు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుండి 12 వరకు 99 రోజులపాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు.

అన్ని శాఖలు సమన్వయంతో పని చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త. మార్చి 4**

మంగళవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులోని ఆదేశాల మేరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని , నిర్దేశించిన తేదీల ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ఈ నెల 6 న ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశాన్ని నల్గొండలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఇతర కార్యక్రమాలన్నింటిలో గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. అధికారులందరూ వారంలో కనీసం నాలుగు రోజులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, నిబద్ధతతో, బాధ్యతగా పనులు నిర్వహించాలి ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నదని, ఇందులో ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ఫైల్స్ క్లియరెన్స్, ఆరోగ్యం, విద్య సంక్షేమం, వ్యవసాయం, మహిళలు ,యువత, క్రీడలు, పర్యావరణం, డ్రగ్స్ నివారణ, రహదారి భద్రత తదితర అంశాలపై షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే గ్రామసభలు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాలని చెప్పారు . ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టే ప్రత్యేక పనులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అమలు చేసిన కార్యక్రమాలు చేపట్టనున్న కార్యక్రమాలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య కార్యక్రమాలు, ప్రత్యేకించి హెచ్ పి వి వ్యాక్సినేషన్, సోలార్ విద్యుత్ ,జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచే కార్యక్రమాలు, పిల్లలకు గుణాత్మక విద్య అందించడం, డ్రగ్స్ నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, జాబ్ మేళా నిర్వహణ, పర్యావరణంలో భాగంగా నర్సరీల పంపకం, వివిధ పథకాల కింద ఇప్పటివరకు లబ్ధిదారులకు చేకూర్చిన లబ్ది వంటి వాటిని గ్రామ సభలలో వివరించడం, యువజన వారోత్సవంలో భాగంగా నిర్వహించే మండల స్థాయి కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు భాగస్వాములు కావాలని, అలాగే అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమాల వంటివి నిర్వహించాలని చెప్పారు. ఈనెల 6 న అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో శానిటేషన్ కార్యక్రమాలతో పాటు, ఫైల్ క్లియరెన్స్ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా ఆయా శాఖల వారిగా సాధించిన అభివృద్ధిపై ప్రజలందరికీ తెలియజేయాలని, అన్ని కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలని, వీలైనంతవరకు గ్రామసభల్లో లబ్ధిదారులతో మాట్లాడించాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా అంశాల వారిగా నిర్వహించాల్సిన పనులపై సంబంధిత శాఖల అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్ డి ఓ లు,జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఎన్జీ కళాశాల విద్యార్థికి టైక్వాండో ఛాంపియన్‌షిప్ లో గోల్డ్ మెడల్



**నల్గొండ టౌన్ మార్చి 04, ప్రభాత వార్త:**

నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందిన (ఆటానమస్), ఎన్. మనోజ్ యాదవ్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ 20252026లో అండర్80 కేజీ విభాగంలో సీనియర్ గోల్డ్ మెడల్ పతకం సాధించారు. అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ నేషనల్స్‌లో పంజాబ్‌లో దేవ్ విశ్వవిద్యాలయం జలంధహార్ 16032026 నుండి 20032026 వరకు జరిగే పోటీల్లో అతను ఎంపికయ్యారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మరియు కళాశాల సిబ్బంది మనోజ్ యాదవ్‌ను ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అదే మల్లేశం అభినందించారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అతని విజయం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎం. వెంకట రెడ్డి, డాక్టర్ వెంకటేశం, నర్సింగ్ కోటయ్య, మన్నెం వెంకటయ్య, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని అభినందించారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడి

కాంగ్రెస్ మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి

ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**



:తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ మాదిగలకు ఒక స్థానం ఇవ్వాలని, గత లోక్ సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు చేసిన అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగలు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్ లో రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ నుండి పార్లమెంట్ లో ఓసిలకు, బీసీలకు, ఎస్టీలకు అలాగే ఎస్సీలలో మాలలకు ప్రాతినిధ్యం ఉందని అన్నారు. కానీ ప్రాతినిధ్యం లేని కులం మాదిగలు మాత్రమే అని అన్నారు. ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న రెడ్డి, బీసీ సామాజిక వర్గానికి ఇచ్చే బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు.మాదిగ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉన్నాడని అనుకోవాలని మాదిగలకు గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగ జాతిపై సవతి ప్రేమను చూపుతున్నాడని అన్నారు.మొన్న 5 శాసన మండలి స్థానాలు భర్తీ అయితే అందులో ఒకటి కూడా మాదిగలకు ఇవ్వలేదు అని అన్నారు.కనుక ఇప్పుడు చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు.ప్రస్తుతం భర్తీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించే విధంగా అధిష్టానాన్ని ఒప్పించి న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదనే ఉందని అన్నారు.రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు న్యాయం జరిగే వరకు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు అవసరమనుకుంటే ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళనలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి మధ్య దేవయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపా అధ్యక్షులు మాచర్ల సుదర్శన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు మాసారం వెంకన్న మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ తదితరులు ఉన్నారు.

## తాటిచేట్టు పై నుంచి పడి తీవ్ర గాయల పాలైన గీత కార్మికుడు

**.దేవరకొండ, మార్చి 04,ప్రభాత వార్త :**

కల్లు గీత వృత్తి ధర్మంలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడడంతో ఓ గీత కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే: గ్రామానికి చెందిన సామల ఎర్రయ్య (56) తండ్రి వెంకయ్య, కల్లు గీస్తూ జీవనం సాగిస్తుంటారు. ఎప్పటిలాగే బుధవారం



సాయంత్రం కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కుతుండగా ఒక్కసారిగా కాలు జారి కిందపడిపోయారు. ఇది గమనించిన సమీపంలోని రైతులు వెంటనే అక్కడికి చేరుకొని, తీవ్రంగా గాయపడిన ఎర్రయ్యను చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు. బాధితుడి పరిస్థితిని చూసి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జానకీపురంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**అడ్డగూడూరు, మార్చి 04 ప్రభాత వార్త:**

అడ్డగూడూరు మండలం జానకీపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గ్రామాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 20 మంది కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు కార్యకర్తలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందని, కలిసి పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి కొమరయ్య, సీనియర్ నాయకులు అంబటి బుచ్చయ్య, బోనాల శ్రీను, ననుపోతు లింగయ్య, శీలా ఎంకన్న, కట్కూరి యాదగిరి, దడిదే మల్లేష్ పార్టీ కార్యకర్తలు చేరారు.



## ఘనంగా గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నూతనకల్..మార్చి04 ప్రభాతవార్త..**

.. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు నకిరెకంటి వెంకన్న బండపల్లి సాగర్ గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ లింగాల రామచంద్రయ్య గొడిశాల లింగన్న గౌడ్ మంగళపల్లి నారాయణ చిర్ర శ్రీనాథ్ కొండ్ర గణేష్ మహేష్ నవిలే ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# కనుమరుగవుతున్న చెరువులు, కుంటలు

**అభివృద్ధి పేరిట చెరువుల కబ్జాపెద్ద చెరువు,**

**అవుసలోని కుంటకు ముప్పు**

**అవుసలోని కుంటను పూడ్చేస్తున్నారా?**

**మోత్కూర్ మార్చి 04 ప్రభాతవార్త;**



మోత్కూరు పట్టణంలో సహజ వనరులు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఒకప్పుడు పట్టణానికి జీవనాధారంగా నిలిచిన చెరువులు, కుంటలు నేడు ఆక్రమణల బారిన పడి తమ ఉనికిని కోల్పోతున్నాయి. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పెద్ద చెరువు, అవుసలోని కుంట ప్రస్తుతం పూర్తిగా ఆక్రమణలకు గురవుతున్నాయి. ఆక్రమణల పేరుతో కొందరు, నిర్మాణ వ్యర్థాల పేరుతో మరికొందరు చెరువులను పూడ్చివేస్తుండటం స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. పట్టణ పరిధిలోని పెద్ద చెరువు ఒకప్పుడు పంట పొలాలకు నీరు అందించే ప్రధాన వనరుగా ఉండేది. స్థానికంగా బిక్కేరు వాగు నుంచి బృందావన్ కాలువ ద్వారా ఈ చెరువు నిండేది. దీంతో భూగర్భ జలాలు పెరగడమే కాకుండా పరిసర ప్రాంతాల వ్యవసాయానికి ఎంతో మేలు కలిగేది. అయితే ఇటీవలి కాలంలో అభివృద్ధి పేరుతో సాగుతున్న ఇళ్ల నిర్మాణాలు చెరువును ఆక్రమించి విస్తరించాయి. మొదట చెరువు ఒడ్డున ప్రారంభమైన నిర్మాణాలు క్రమంగా చెరువు మధ్యభాగం వైపుకు చేరుతున్నాయి. పశువులు అంగడికి ఎదురుగా ఉన్న అవుసలోని కుంట పరిస్థితి మరింత దయనీయంగా మారింది. పట్టణంలో కూల్చివేసిన భవనాల నుంచి వచ్చే నిర్మాణ వ్యర్థాలను అక్కడికి తరలించి పూర్తిగా నింపేస్తున్నారు. దీంతో క్రమంగా నీరు నిల్వ ఉండే ప్రదేశం కనుమరుగవుతోంది. ఒకప్పుడు నీటి వనరుగా ఉన్న కుంట ఇప్పుడు మట్టి, రాళ్లు, కాంక్రీట్ దిమ్మెలతో ల నిండుతుంది. ఇది కేవలం ఒక జలవనరును కోల్పోవడమే కాదు, భవిష్యత్ తరాలకు అవసరమైన సహజ సంపదను నాశనం చేస్తున్నట్లేనని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. పెద్ద చెరువులో అభివృద్ధి కార్యక్రమాల పేరుతో కొన్ని భవన సముదాయాలు ఇప్పటికే నిర్మించబడ్డాయి. వాటిని ఆసరాగా చేసుకుని వెనుక భాగంలో ఇష్టానుసారంగా చెరువు మధ్యభాగం వరకు నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫిర్యా దులు చేసినా, నిరసనలు తెలిపినా అధికారుల నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం ప్రజల్లో ఆవేదన కలిగిస్తోంది. పర్యవేక్షణ లోపంతో ఆక్రమణలు మరింత వేగంగా పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. చెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కాకుండా పర్యావరణ సమతౌల్యానికి కీలక ఆధారాలు. వర్షాకాలంలో వరద నీటిని నియంత్రించడం, భూగర్భ జలాలను నిల్వ చేయడం, వాతావరణాన్ని సమతుల్యం చేయడం వంటి ముఖ్యమైన పాత్రను ఇవి పోషిస్తాయి. ఇవి కనుమరుగైతే భవిష్యత్తులో నీటి కొరత, వరద ముప్పు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణలను అరికట్టి చెరువులను పరిరక్షి ంచాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే మోత్కూరు పట్టణానికి జీవనాధారాలైన ఈ జలవనరులు చరిత్రలో కలిసిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, మార్చి04, ప్రభాతవార్త:**

తెలంగాణలో ఉన్న చేనేత కార్మికులను ప్రభుత్వమే ఆదుకుంటుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు, బుధవారం మున్సిపల్ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరై అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.... గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏకదాటిగా చేనేత రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో చేనేత కార్మికులకు రుణమాఫీ ప్రకటించిన బ్యాంకర్ల సమస్య కారణంగా అందరికీ ఏకధాటిగా రుణమాఫీ చేయడంలో ఆలస్యమైందని వచ్చే అసెంబ్లీ సమావేశంలో చేనేత కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాటం చేసి చేనేత కార్మికులకు ప్రభుత్వం



ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని కాగా పోచంపల్లి మండల ప్రజలకు నాకు మంచి సంబంధాలు ఉన్నాయని గతంలో ఎంపీగా పనిచేసిన సమయంలో కూడా పోచంపల్లి అభివృద్ధికి తోడ్పడ్డారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యల రజిని శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, భారత వాసుదేవ్, అంకం పాండు, తడక గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల భవనాలకు భూమి పూజ

**అడ్డగూడూరు, మార్చి 04 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చిన్నపాడిశాల, జానకిపురం గ్రామాల్లో బుధవారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాలు బలోపేతం కావడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ భవనాలు ఉపయోగపడతాయని అన్నారు. అలాగే గంధమల్ల రిజర్వాయర్ ద్వారా బీక్కేరులోకి నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం మరిన్ని పనులను త్వరలో ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు పూజారి సులోచన భిక్షమయ్య, ననుబోతూ అనితసమ్మయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, మండల అధ్యక్షుడు జోజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ



లక్ష్మీ ్మపురుషోత్తం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విద్యాసాగర్, సోమయ్య , కాంచనపల్లి సర్పంచ్, అంబేద్కర్, చిర్రాగూడూర్ సర్పంచ్ సోమనారాయణ, చిన్నపడిశాల ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, నాయకులు బోనాల నాగేష్, బోనాల రమేష్, అంబటి సమ్మయ్య గోకరీ కృష్ణ, బోనాల సుదర్శన్ మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఎగ్జామ్ మెటీరియల్ అందజేసిన రాజమాత ఫౌండేషన్

**మోత్కూర్ రూరల్ మార్చి 4 ప్రభాతవార్త**



మోత్కూర్ మండలం దాచారం, పాటిమట్ల గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ని, విద్యార్థులకు, రాజామాత ఫౌండేషన్ టీమ్ పరీక్షా మెటీరియల్ పంపిణీ చేశారు. బుధవారం రాజామాత ఫౌండేషన్ టీమ్ ఆధ్వర్యంలో 12 వేల రూపాయలు విలువచేసే పరీక్షకు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి మ్యాథమెటిక్స్ లో 10కి 10 గ్రేడ్ సంపాదించిన విద్యార్థులకు 5000 రూపాయలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్ రెడ్డి కో ఆర్డినేటర్ పూజిత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు నర్మద, వీరయ్య, ఆనంద కుమార్, నాగరాజు, సైదులు మరియు యగ్నేష్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఆరోగ్య లక్ష్మి కమిటీ ఎన్నిక

**అడ్డగూడూరు, మార్చి 04 ప్రభాతవార్త**



:అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం ఆరోగ్యలక్షి ్మ కమిటీని ఎన్నుకున్నారు. సర్పంచ్ మందుల రేణుక చైర్మన్ గా 11 మంది సభ్యులతో కలిసి ఆరోగ్యలక్షి ్మ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు నాణ్యమైనవి అందజేయాలని, బాలింతలకు సరియైన భోజనం అందేల చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మధురమ్మ, ఏఎన్ఎం జి. లలిత, ఉపాధ్యాయులు తిలక్, అంగన్‌వాడి టీచర్ నిరీక్షణ , ఆశా వర్కర్లు, అంగన్వాడి ఆయాలు, సీహెచ్‌వోలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ

**తుంగతుర్తి .మార్చి 4. ప్రభాతవార్త:.**

పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ,మాజీ సర్పంచ్ జటంగి మల్లయ్య తండ్రి పాపయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బుధవారం సంగెం గ్రామానికి వచ్చి పాపయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు దుబ్బాక కిషోర్ ఇటీవల ప్రమాదవశాత్తు పడడంతో కాలుకు తీవ్ర గాయం కావడంతో వారిని పరామర్శించారు. వారిని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండ గాని రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, మల్లయ్య ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్ల పంపిణి అభినందనీయం

**మిర్యాలగూడ, మార్చి 4 ప్రభాతవార్త**

రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయం చేస్తున్నట్టు తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు విపత్కర పరిస్థితుల్లో సహృద్భావంతో, సేవానిరతితో అనేక మంది యువతలో ఆర్యవైశ్యులు స్ఫూర్తి నింపారని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్



ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోళ్ళరామ్ శేఖర్, కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి, పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాముకు హమీద్ షేక్ హార్థిక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రషీద్, ముర్తుజా, హాజీ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు, రెండు ట్రాక్టర్లు సీజ్

గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య

**మిర్యాలగూడ, మార్చి 4 ప్రభాతవార్త**



అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్ల తో పాటు మరో రెండు ట్రాక్టర్లను గుర్తించి సీజ్ చేసినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. వివరాల ప్రకారం.... మిర్యాలగూడ మండలం ఆలగడప టోల్గేట్ వద్ద సోమవారం వాహన తనిఖీలు చేస్తుండగా నేరేడుచర్ల వైపు నుండి మిర్యాలగూడకు అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు పట్టుబడ్డాయని, మట్టి తరలింపుకి అనుమతి పత్రాలు లేక పోవడంతో వాటిని సీజ్ చేసి టిప్పర్ యజమానులు, డ్రైవర్ల పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి వైపు నుండి మిర్యాలగూడకు అక్రమంగా మట్టి తరలిస్తున్న మరో రెండు ట్రాక్టర్లను గుర్తించి సీజ్ చేశామన్నారు. గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక మట్టి తరలిస్తే వేంటనే పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**మాడుగులపల్లి, మార్చి 04ప్రభాతవార్త**



ఐసీడిఎస్ ప్రాజెక్ట్ మాడుగులపల్లి మండల కేంద్రంగా,బాల్య వివాహాలపై, అక్రమ దత్తత పై, ప్రేమ పెళ్లిళ్ల వంటి విషయాలలో, యువతీ, యువకులకు అవగహన కల్పించాలని, అందుకు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన రూరల్ సీడీపీఓ చంద్రకళ.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలలో, సర్పంచ్ లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శుల సమిష్టి సహకారంతో, గ్రామాలలో, తెలిసి తెలియని వయసు లో యువత లేచి పోవడం, పారి పోవడం, గర్భం దాల్చడం, పిల్లల అక్రమ దత్తత, బాల్య వివాహాలు వంటి విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహనా కల్పించి యువతను సక్రమ మార్గంలో నడిచేందుకు, అధికారులు,కింది స్థాయి సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమం లో ఎం పి డి ఓ వంశిదర్, విద్యాదికారి వెంకటమ్మ, ఎం పి ఓ సంగీత,ఏపీఓ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం మధుసూదన్, సీనియర్ అసిస్టెంట్ రమ్య, అంగన్వాడీ సూపర్వైజర్ లక్షి ్మ, నాగమణి తదితరులున్నారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి తరలింపు

**మాడుగులపల్లి, మార్చి 04ప్రభాతవార్త**



ప్రభుత్వ అనుమతులు లేకుండా, ప్రభుత్వ ఆదయానికి గండి కొడుతూ,మండలంలో ని, ఇసుకభావి గూడెం గ్రామ రెవెన్యూ శివారు,బత్తాయి తోటల నుంచి,మిర్యాలగూడ ప్రాంతానికి మట్టిని తరలిస్తూ, ఇసుక భావి గూడెం, తోపుచర్ల గ్రామ రోడ్లపై, దుమ్ము, దూలితో ప్రజలు నా,, న అవస్థలు పడుతున్నట్లు, టిప్పర్ల, ట్రాక్టర్ల రాకపోకలతో పిల్లలు, పెద్దలు రోడ్లపై నిలబడలేని పరిస్థితి ఉందని,ఇదే విషయమై రైతును,జేసీబీ వాహన దారులను సంప్రదించగా,అంతా మా ఇష్టం,మా మట్టి మేము అమ్ముకుంటాం,అధికారులకు అందాల్సింది అందిందని నిరక్ష ్యపు సమాధానం చెప్పడం గమనార్హం, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ కు వినతి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

జిల్లాలో పనిచేస్తున్న వెటర్నరీ సబ్ సెంటర్లలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిద్ధగోని వెంకటరమణ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళా ఉద్యోగులు తాగునీరు, విద్యుత్, ప్రాథమిక వసతులు తదితర సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.వెటర్నరీ సబ్ సెంటర్లు గ్రామీణ ప్రాంతాలలో పశువైద్య సేవలను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని, జిల్లాలోని అన్ని వెటర్నరీ సబ్ సెంటర్లలో మహిళలకు ప్రత్యేక సదుపాయాలు వెంటనే కల్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి భూష బోయిన నరసింహ యాదవ్, గౌరవ అధ్యక్షులు పిండం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు రాజేశ్వర్, జిల్లా నాయకులు నల్లమాసు ఉపేందర్ గౌడ్, సహాయ కార్యదర్శులు నల్లమాసు జహంగీర్, ఈరబోయిన మహేందర్, రమేష్ లు పాల్గొన్నారు.






## కౌన్సిలర్ చక్రి ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

**మిర్యాలగూడ, మార్చి 4. ప్రభాతవార్త:.**



మిర్యాలగూడ పట్టణంలో 8వ వార్డు పరిధిలో గల ప్రకాష్ నగర్, గణేష్ నగర్ లో స్థానిక కౌన్సిలర్ ఆంగోతు చక్రపాణి(చక్రి ) ఆధ్వర్యంలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ప్రజలందరూ చిన్న, పెద్ద, లింగ బేధం లేకుండా సామాజిక వ్యత్యాసాలు లేకుండా అందరూ సంతోషంగా పరస్పరం రంగులు చల్లుకుంటూ అభినందనలు తెలుపుకుంటూ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చక్రి మాట్లాడుతూ హోలీ పండుగతో అందరి జీవితాల్లో వెలుగు నిండాలని స్నేహ సంబంధాలు పెంపొందించుకుంటూ అందరం స్నేహ పూర్వక వాతావరణం లో కలివిడిగా కలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చక్రి యువసేన, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అనితా రెడ్డి సేవలు అమోగం

**మాడుగులపల్లి, మార్చి 04ప్రభాతవార్త**



ఆపద సమయంలో ఆపద్బంధవు లా,కుటుంబ సభ్యులు విషాదంలో ఉన్న సమయంలో వారికి,చేదోడుగా ఆపన్న హస్తం అందచేస్తున్న సర్పంచ్ అనితా వెంకట్ రెడ్డి రెడ్డి సేవలు అమోగమని, మండలంలోని ఇసుకభావి గూడెం గ్రామం లో బుధవారం పుట్టల యల్లయ్య అంత్యక్రియల అనంతరం, వచ్చిన బంధు మిత్రులకు, దాదాపు 100 మందికి భోజనాలను అందచేసినట్లు వారిసేవలకు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. వారు మునుముందు ఇలాంటి కొనసాగించాలని కొనియాడారు.

## నారాయణరెడ్డి కి ఘన నివాళి

**త్రిపురారం, మార్చి 4. ప్రభాతవార్త:.**

మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజ్జె ల నారాయణరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల వివి ద రాజకీయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గోపగాని మాధవి, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్తి భారత్ రెడ్డి, పాక్స్ మాజీ చైర్మన్లు అనుముల అనంతరెడ్డి, అనుముల నర్సిరెడ్డి, గోపగాని శ్రీనివాస్ ఆలంపల్లి జానయ్య, అనుముల వెంకట్ రెడ్డి, కసిరెడ్డి నరేష్, మల్లయ్య తదితరులున్నారు.బా రాస నాయకుల సంతాపం. గజెల నారాయణరెడ్డి మృతి పట్ల ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ బారాస నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నగిరి శ్రీనివాస్ తదితరులుమృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి సంతాప వ్యక్తం చేశారు.

# మార్చి రెండవ వారంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మోడల్ కాలనీ ప్రారంభం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 4, ప్రభాత వార్త :*

హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రం లోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మించిన 2,160 మోడల్ హౌసింగ్ కాలనీ ని ఈ నెల రెండవ వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. బుధవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామ స్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీ పను లు ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ ఆదర్శ గృహ కాలనీ ప్రారంభానికి ముఖ్యమం త్రి ఏ. రేవంత్ రెడ్డిని ఆహ్వానించి నట్లు చెప్పారు. కాలనీ నిర్మాణ పనులు అవసరమైతే అదనపు సమ యం పనిచేసేలా కూలీల ను సిబ్బందిని పెట్టి వచ్చే వారం లో అన్ని పనులు పూర్తి చేయా లని సంబంధిత శాఖల అధికా రులను ఆదేశించారు. 2023లో కాంగ్రె స్ పార్టీ మళ్లీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్ పున రుద్ధరణకు చర్యలు ప్రారం భించినట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో గృహ నిర్మాణ శాఖా మంత్రిగా ఉన్న సమయం లో 110 ఎకరాల దేవదాయ శాఖ భూమిని 125 కోట్లు చెల్లించి కొనుగోలు చేసి 2160 ఇండ్ల పనులు ప్రారంభిం చిన ఈ ప్రాజెక్ట్ పనులు 2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత పను లు ఆగిపోగా 2023 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క నిధులు ఇచ్చి పనులు వేగ వంతం చేశామన్నారు టిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిరక్ష్యానికి గురైన మోడల్ కాలనీ ఇండ్ల పనులను తిరిగి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇపుడు పూర్తి చేయడం జరుగుతుంద న్నారు. ఈ ఇండ్ల పంపిణీలో వెనుకబడిన వర్గాలు, నిరుపేద గ్రామీణ కూలీలు, రైస్ మిల్ కార్మికులకు మొదటి ప్రాధాన్య తీస్తామన్నారు.

హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వెయ్యి మందికి ముందుగా గృహాలు అందిస్తా మన్నారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఉండేం దుకు ఆర్డిఓ ఆధ్వర్యం లో అధికారుల బృందానికి ఈ బాధ్యత అప్పగించినట్లు ఆయ న తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని తెలిపారు మోడల్ కాలనీ ప్రారంభోత్సవానికి సన్నా హాకాలు కొనసాగుతున్నాయని కాలనీ పరిసర ప్రాంతాలను ప్రత్యేకంగా సుందరీకరణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్ పీ కే నరసిం హ, హౌసింగ్ పిడి సిద్ధార్థ, ఆర్టీ కల్చర్ పి డి నాగయ్య ఆర్డీవో వి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, డిసిసి అధ్యక్షులు గుమ్మడి నరసయ్య, తహసిల్దార్ కవిత ఇతర అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు



## 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలను ప్రారంభించిన డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం

*పాలకీడు మార్చి, 04, ప్రభాతవార్త*

పాలకీడు మండలంలోని భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలను బుధవారం నాడు, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ సవరం నాగమల్లేశ్వర రావ్, మరియు సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి, శ్రీ పి.యస్.రావ్, సంయుక్తంగా జెండా ఎగురవేసి, కంపెని కార్మికులు, స్టాఫ్, సెక్యూరిటి సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన మరియు భద్రత శపథం చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ శ్రీ యస్.నాగ మల్లేశ్వర రావ్, మాట్లాడుతూ 2026 సంవత్సరపు జాతీయ భద్రతా నినాదం అయిన భద్రతను పెంపొందించటానికి ప్రజలను నిమగ్నం చేయండి. మరియు విద్యావంతులుగా మార్చి శక్తివంతులను చేయండి. అనే నినాదం గురించి వివరిస్తూ భద్రతను పెంపొందించే విషయం లో ప్రజలను విద్యావంతులను చేయటం, మరియు వారికి భద్రత యొక్క అవగాహనను కల్పించటం ద్వారా, సమాజంలో, పని ప్రదేశాల వ్యవస్థలో లోపాలు తలెత్తి ప్రమాదాలు జరుగకుండా నివారించేట్లు మరియు ఆకస్మిక ప్రమాదాలను సయితం సమర్ధవంతంగా ఎదుర్కొనేట్లు ప్రజలను శక్తివంతులుగా మార్చి ప్రజల భాగస్వామ్యంతో వ్యవస్థను పటిష్టం చేయాలని తెలిపారు. మరియు డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం 2026 వ సంవత్సరానికి గాను భారత ప్రభుత్వ జాతీయ భద్రతా సమాఖ్య ఆధ్వర్యం లో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించి విశిష్టమైన గుర్తింపును పొందినదని తెలియచేసారు. ఇట్టి 55 వ జాతీయ భద్రతా వారోత్సవాలలో పాల్గొన్న అందరికి డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారి తరపున స్వీట్లు అందచేసారు.



## బి ఏ డిగ్రీ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 4,ప్రభాత వార్త :*

ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులకు పారిశ్రామిక పర్యటన, పరిశీలన ద్వారా ప్రత్యక్ష పని అనుభవం , సాంకేతిక పరిజ్ఞానం పెంపొందు తుందని హుజూర్ నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామా రావు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ బిఏ డిగ్రీ ఆర్థశాస్త్ర విద్యార్థులకు మార్కెట్ కమిటీ , గోదాముల నిర్మాణం నిర్వహణ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. పట్టణంలోని మార్కెట్ కమిటీ లో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళు,గోదా ముల నిర్వహణ, ప్రభుత్వ అందిస్తున్న రైతు బంధు పథకం గురించి ఈ సందర్భంగా వివరిం చారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ విద్యార్థులతో మాట్లాడుతూ పారిశ్రామిక పర్యటన తరగతి గదిలో నేర్చు కున్న అంశాలను వాస్తవంగా స్థానిక పరిస్థితులు నిర్వహణ పద్ధతు లతో పోల్చి చూసుకోవ డానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యా ర్థుల నైపుణ్యాలు పెంపొందటా నికి, భవిష్యత్ లో హాజరయ్యే పోటీ పరీక్షలలో మంచి మార్కు లు సాధించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సి లర్ కోతి సంపత్ రెడ్డి, సులువ చంద్ర శేఖర్, దగ్గుపాటి బాబు రావు, మార్కెట్ కమిటీ సెక్రటరీ ఆర్ సంతోష్ కుమార్, సెక్రటరీ ఎం ఏ ఘని , సూపర్ వైజర్ నవీ న్ కుమార్, కళాశాల సిబ్బంది క్రాంతి కుమార్, సైదా నాయక్ తదితరులు పాల్గొ న్నారు.



## నేడు సీజ్ చేసిన వాహనాల వేలం

*హుజూర్ నగర్ క్రైమ్, మార్చి4, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో సీజ్ చేసిన వాహనాలు బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జున రెడ్డి బుధవారం ప్రకటన లో తెలిపారు. పలు ఎక్సైజ్ నేరాల్లో సీజ్ చేసిన 23 వాహనాలు ఈ నెల 5 న ఉదయం 10 గంటల కు హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. లక్ష్మ నాయక్ పర్యవేక్షణలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలం రోజు ఉదయం 9 గంటలకు స్టేషన్ లో దరావత్ రుసుము చెల్లించి ఆక్షన్ లో పాల్గొనాలని ఆ ప్రకటన లో సిఐ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు.




## ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 4, ప్రభాత వార్త*

:గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం లో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఆశా కార్యకర్త ల సేవలు ఎంతో అమూల్యమై నవనీ ఐ



ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగ న్న గౌడ్ అన్నారు. బుధవారం ఆశ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తల్లీబిడ్డల ఆరోగ్యం, టీకాలు, జ్వర సర్వేలు, ప్రభుత్వ వైద్య పథకాల అమలు వంటి ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కొనియాడారు. చాలా తక్కువ వేతనాలతో పాటు ప్రోత్సాహక రుసుముల ఆలస్యం, పనిభారం పెరగడం వంటి సమస్యలు వా రు ఎదుర్కొంటున్నారని, ఆశా కార్యకర్తల వేతనాల విడుదల సమస్యలను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ దృష్టికి తీసుకెళ్లి వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కృషి చేస్తామని తెలిపా రు. ఈ కార్య క్ర మం లో ఐ ఎన్ టి యు సి అనుబంధ ఆశా కా ర్యకర్తల సంఘ జిల్లా ఉపాధ్య క్షులు సీత, మండల అధ్యక్షులు సుశీల, వర్కింగ్ ప్రెసిడెంట్ మాల తి, జ్యోతి, సబిత తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్పాహారం పంపిణీ

*నేరేడుచర్ల మార్చి 4 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోనేరేడు చర్ల ,దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ ఫాస్ట్ గవర్నర్ దివంగత ముడుంబై రామానజాచార్యులు సతీమణి మంగతాయారు ఆర్థిక సహాయంతో విద్యార్థులకు ఆల్పాహార పంపిణీ ని బుధవారం ప్రారంభించారు, రెండు పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు 15వేల రూపాయలతో ఆల్పాహారాన్ని అందించనున్నారు, ఈసందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టుమధు,పుట్లూరిసత్యనారాయణరెడ్డి, మంగతాయారులు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు అల్పార కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఇట్టి కార్యక్రమాల్ని రామానుజాచారి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ చల్లా ప్రభాకర్ రెడ్డి ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి క్లబ్ ఉపాధ్యక్షులు గుండ సత్యనారాయణ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి బాల వెంకటేశ్వర్లు కొణతం ఆదిరెడ్డి బసవ కోటేశ్వరరావు కొప్పుల లక్ష్మీ ్మనారాయణ శివయ్య శివయ్య శివయ్య పాఠశాల ఉపాధ్యాయు లు జి శ్రీదేవి వి శ్రీనివాసరావు జై శ్రీనివాస్ అశోక్ కుమార్ విజయకుమార్ సైదా బి నూర్జహాన్ బి శ్రీనివాస్ వై జానయ్య ఎం సైదులు యాదగిరి నగేష్ శ్రీనివాస్ బాలు తదితరులు పాల్గొన్నారు



# ఇది పేదల కడుపు కొట్టె ప్రభుత్వం



యాదగిరిగుట్ట మార్చి 04 (ప్రభాత వార్త) :

ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు మర్చిపోయి పేదల కడుపు కొడుతుందని భాజపా స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్. యాదగిరిగుట్ట పట్టణ పార్టీ అధ్యక్షులు తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని యాదగిరిపల్లి, బీసీ కాలనీలో నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ళ బాధితులను పార్టీ నాయ కులు కలిసి వారి బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల కడుపు కొట్టడానికే ఈ రాష్ట్రంలో అధికారులకు వచ్చిందని రచ్చ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలో ఇందిరా కాలనీ , బీసీ కాలనీ, యాదగిరి పల్లి ప్రాంతాల్లో సుమారు 762 ఇళ్ళను నిషేధిత జాబితాలోకి చేర్చిందని పేర్కొ న్నారు. దీనివల్ల ఆ ఇల్లును అమ్మడం ,కొనడం లోన్ తీసుకోవడం జరగదని ఆపద వచ్చిన,కష్టం వచ్చినా ఆ ఇంటిని యజమాని అమ్మడానికి వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వం చేస్తున్నటువంటి దుర్మార్గం చర్య అని ఆయన దుయ్యబట్టారు. పట్టణ అధ్యక్షుడు కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకే మేము పేదలకు ఇల్లు ఇస్తున్నామని చెప్పుకుంటున్నారు తప్ప వాటితో ఒరిగేది ఏమీ లేదని ఆయన అన్నారు. ఈ నామమాత్రపు ఇళ్ళతో సుమారు 762 కుటుంబాలకు కట్టిన ఇళ్ళ కు విలువ లేకుండా పోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను రెగ్యులరైజ్ చేయకుండా మున్సిపల్ టాక్స్ ను ముక్కు పిండి వసూలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం నిజంగా సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూములను, ఇండ్లను, రెగ్యులరైజ్ ఎందుకు చేయరు అని ప్రశ్నించారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ లేక కొన్ని లక్షల మంది ప్రజలు, వ్యాపారస్తులు రోడ్డు మీద పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి చర్యల ద్వారా బతికి ఉండగానే పేదల ప్రాణం తీసేటట్టు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.కావున తక్షణం స్థానిక ఎమ్మెల్యే, అధికారి యంత్రాంగం వీటన్నిటిని రెగ్యులర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బాధితుల భారీ నిరసన కార్యక్రమాలు చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్ , సీనియర్ నాయకులు బోద సురేష్, కార్యదర్శి లు దొమ్మాట ప్రభాకర్ ,ఆలేటి కర్ణ, సురేష్, బోడ బుచ్చి బాబు, వాల్మీకి అజయ్, నరేష్, చైతన్య, వంశీ, అనిల్, శ్యామ్, ప్రవీణ్, నిఖిల్, రమేష్ , విజయ్ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీవో తో కలిసి నిధులు స్వాహా చేస్తున్న ఎంపీడీవో.

రాజాపేట, మార్చి 4 ప్రభాతవార్త

తమ తప్పులు బయటపడతాయనే నెపంతో జర్నలిస్టులను కూడా కార్యాలయానికి రావద్దని, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది ఎవరు మాట్లాడొద్దని ఎంపీడీవో హుకుం జారీ చేసి ఎంపీఓతో కలసి నిధులు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 206 బూతులకు గాను ప్రతి బూతుకు 2000 రూపాయల చొప్పున మంజూరి అయి నిధులు విడుదల కాగా పంపిణీ సక్రమంగా జరగలేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎంపీడీవో కార్యాలయానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం వచ్చిన నిధులు కూడా వారిద్దరే నొక్కినట్లు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల డిపాజిట్ డబ్బులు వాడుకున్నట్లు, ఎలాంటి వాహనంలో తిరగకుండా మండలంలో కారులో తిరుగుతూ గ్రామాలను సందర్శించినట్లు నెలకు 35 వేల రూపాయలు ప్రభుత్వ నిధులు కాజేస్తున్నట్లు ఎంపీడీవో పై విమర్శలు ఉన్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శులు కొందరు తమ విధులను పక్కకు పెట్టి ఎంపీడీవో, ఎంపీవో లు చెప్పిన పనులు చేస్తున్నట్లు, కొందరు కార్యదర్శుల పై అనవసర పెత్తనాలు చేస్తున్నట్లు మండలంలో చర్చ ఉంది. జిల్లా అధికారుల స్పందన లేకపోవడం పట్ల వారు కూడా ములాఖత్ అయినట్లు అనుమానం వస్తుందని, ఈ విషయంపై ఎంపీడీవో ను వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించలేదు, సూపరిండెంట్ ను వివరణ కోరే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు. రాజపేట మండల పరిషత్ కార్యాలయం ను జిల్లా అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీ స్వామివారి సేవలో పద్మశాలి సంఘం అధ్యక్షులు

రాజాపేట, మార్చి 4 ప్రభాతవార్త

రాజపేట పట్టణ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ కుటుంబ సభ్యులతో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని బుధవారం దర్శించుకున్నారు. చిన్నం వెంకటరమణ పుష్పలత పుణ్య దంపతులు వారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు అష్టోత్తర పూజలు చేసిన అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదం అందజేసారు. అనంతరం శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు.

# నమిల అంగన్వాడీలో ఏ ఎల్ ఎం సి కమిటీ సమావేశం



రాజాపేట మార్చి 4 ప్రభాతవార్త

రాజాపేట మండలం నమిల అంగన్వాడి కేంద్రం 1లో బుధవారం ఏ ఎల్ ఎం సి కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచి పులి రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మ, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, ఆయాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



రాజాపేట మార్చి 4 ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను బొంధుగుల సర్పంచి పయ్యావుల ఎల్లయ్య గ్రామ పెద్దలు కోరారు. బుధవారం ఆయనను కలసి గ్ర్రామలోని సమస్యల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య ఉపసర్పంచ్ అబిద్ వార్డు సభ్యు డు శీను రమేష్ గ్రామస్తులు సిద్దులు రాజు రాములు కిషన్ కనుకయ్య మహేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన ఆలేరు విద్యార్థులు

ఆలేరు, మార్చి 4, ప్రభాతవార్త :



ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటుతూ పట్టణానికి గౌరవం తెచ్చారు.గత నెల ఫిబ్రవరి 13, 14, 15 తేదీలలో బొమ్మలరామారం లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాలికల షూటింగ్ బాల్ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున పాల్గొన్న తొమ్మిదవ తరగతి విద్యార్థిని భవాని ప్రథమ స్థానం సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. నెల 1 ,2 తేదీలలో వలిగొండ మండలం ఇంద్రపాలనగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలుర షూటింగ్ బాల్ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు తృతీయ స్థానం పొందింది. ఈ జట్టులో ఆలేరు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి రిత్విక్ చరణ్ పాల్గొని తన ప్రతిభను చాటాడు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ మరియు తృతీయ స్థానాలు సాధించిన ఈ క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, పిజకల్ డైరెక్టర్ పూల నాగయ్య, మేఘరాజు, అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



తుర్కపల్లి ,మార్చి 4 ప్రభాతవా ర్త

తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై ఒక్కరోజు విధులను నిర్వర్తించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య, పంచాయతీ కార్యదర్శి దార మహేందర్ ,వార్డు సభ్యులు నారా నాగరాజు , కొడపాక మహేష్, పల్లెపాటి అనిల్ కుమార్, ఉపాధ్యాయులు రజిత , విద్యార్థులు పాల్గొన్నారు

# పోచమ్మ గుడిలో అభిషేకాలు

తుర్కపల్లి, మార్చి 4 ప్రభాతవా ర్త



ుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ రాగుల లక్ష్మి రామచంద్రయ్య ఆధ్వర్యంలో వార్డు సభ్యులు పోచమ్మ తల్లి దేవాలయంలో అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుర్రాల ప్రశాంత్ ,మోర శ్రీను ,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోటి సత్యనారాయణ ,కనకయ్య ,గుర్రాల కనకయ్య, గుర్రాల ఐలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో హోలీ సంబరాలు



రాజాపేట మార్చి 4 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. టీచర్ రాపాక భాగ్యలక్ష్మి విద్యార్థులతో కలిసి రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించి హోలీ పండుగ విశేషాన్ని పిల్లలకు వివరించారు. పిల్లలకి, తల్లిదండ్రులకి అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

# యాదయ్య కుటుంబానికి ముత్యం రాజు సాయం

రాజాపేట మార్చి 4 ప్రభాతవార్త

రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన అమరాజు యాదయ్య దశదినకర్మ, సంతాప కార్యక్రమానికి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యం రాజు ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నా సమస్య పుట్ట వీరయ్య,, అమరాజు శ్రీను, అమరాజు సిద్దులు, అమరాజు నర్సింలు, రవి ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, మార్చి 04, ప్రభాతవార్త:**

గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారుజ.సర్పంచులకు ఈనెల 2 నుండి 7వ తేదీ వరకు 3వ విడత, సూర్యాపేట ,ఆత్మకూర్ (ఎస్),మునగాల,చివ్వేంల,పెన్‌పహాడ్ మండలాల సర్పంచులకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.మాట్లాడుతూ సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం, ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీ పనుల నిర్వహణ, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్క సర్పంచ్ ఈ



శిక్షణనుసద్వినియోగం,చేసుకోవాలని కోరారు. తద్వారా తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మారుతున్నకాలానికి,అనుగుణంగా,సాంకేతికతను,వినియోగించుకోవాలని, సాంకేతిక అంశాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తద్వారా ప్రజా సౌకర్యాలపై మరింత శ్రద్ధ పెట్టవచ్చునిఅన్నారు.కార్యక్రమంలో జిల్లాపంచాయతీఅధికారియాదగిరి, సర్పంచులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఘనంగా హోలీ వేడుకలు

**నూతనకల్.. మార్చి 04, ప్రభాతవార్త: .**



.మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో హోలీ పండుగ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు.యువతి యువకులు,మహిళలు, చిన్నారులు,చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ జరుపుకున్న హోలీ సంబరాలు అంబరాన్నంటాయి.ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాల నడుమ గడిపారు. ఈ కార్యక్రమంలో బక్కహేమ్లతండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, మార్చి 04, ప్రభాతవార్త:**

మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో వసతి, సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం బాలికల రెసిడెన్షియల్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ రూమ్,కిచెన్ షెడ్, లైబ్రరీ, కలెక్టర్ పరిశీలించారు. కిచెన్ రూమ్ లో విద్యార్థులకు వడ్డించుటకు తయారుచేసిన భోజనం, పప్పు, కూరలు, సాంబారు పరిశీలించారు, కూరగాయలు, పప్పులు, వంట నూనెలు,తదితర,నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు, వంట సామాన్లు, కూరగాయలు వెలుతురు తగిలే విధంగా పైన టేబుల్ మీద ఉంచుకోవాలని అన్నారు. డైనింగ్, వాష్ ఏరియా



ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలనికలెక్టర్,అన్నారు.తదుపరి విద్యార్థులతో మాట్లాడారు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు కలెక్టర్ ల్యాబ్, బిల్లింగ్, డైనింగ్ టేబుల్, బెడ్స్ పిల్లలు చైతర వసతులు కల్పించాలని కోరారు.కళాశాలలో ఫిర్యాదులు బాక్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మోతే మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డిని సిపిఎం పార్టీ నుండి బహిష్కరణ

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

**మోతె.. మార్చి 4 ప్రభాత వార్త.**

. సిపిఎం పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగించేలా అనైతిక చర్యకు పాల్పడిన సిపిఎం పార్టీ మోతె మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి ని సిపిఎం పార్టీనుండి బహిష్కరిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేటి నుండి ఆయనకు సిపిఎం పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆయన పాల్పడిన అనైతిక చర్య వల్ల పార్టీకి తీవ్ర నష్టం కలిగినట్టుగా భావిస్తున్నామన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**సూర్యాపేట టౌన్, మార్చి 04, ప్రభాతవార్త:**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ ట్రెజరర్ చల్లా లక్షీ ్మకాంత్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2లో పదవ తరగతి విద్యార్థులకుయామ సంతోష్, శ్రీరంగం రాము పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్షీ ్మకాంత్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షి ంచారు. పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంను సాధించే విద్యార్థికి 5116 రూపాయల నగదు బహుమతిని అందజేస్తానని ప్రకటించారు.అనంతరం బొమ్మిడి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని అన్నారు.ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు.విద్యతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.యామ సంతోష్, శ్రీరంగం రాము మాట్లాడుతూ రానున్న పదవ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణతను సాధించాలని అన్నారు.ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలని పరామర్శించిన కిషోర్ కుమార్

**..నూతనకల్.. మార్చి 04 ప్రభాతవార్త..**

మండల పరిధిలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూరగుండ్ల సైదులు తండ్రి చంద్రయ్య, మండల కేంద్రానికి చెందిన దేవి రెడ్డి మల్లారెడ్డి తండ్రి మారయ్య లు ఇటీవల మృతి చెందగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ బుధవారం పరామర్శించారు.అనంతరం బిఆర్ఎస్వి గ్రామ శాఖ అధ్యక్షుడు కోత్వాల నరేష్ కు ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి గాడిదల లింగరాజు యాదవ్ గూగుల్ కొటేష్ నాయక్ వార్డు సభ్యులు ఉప్పల వీరు యాదవ్ గోవర్ధన్ సురేందర్ సతీష్ నాయకులు గాజుల తిరుమలరావు,గుగులోత్ నర్సింగ్ నాయక్,మందడి సోమిరెడ్డి మొగుళ్ల వెంకన్న చూడి లింగారెడ్డి,కొచ్చర్ల బాబు, మొగుళ్ళ వెంకన్న రేసు వెంకటేశ్వర్లుఇమ్మారెడ్డి రవి,గోల్కొండ విశాఖ, బండి అనిల్ మురళి,కనకటి మహేష్, కిరణ్,వీరమల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలో హోలీ పండుగను జరుపుకున్న :బీర్ల

**బొమ్మలరామారం మార్చ్ 4 ప్రభాతవార్త**

: గిరిజన తండాలో హోలీ పండుగ సంబరాలు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం మండలంలోని గోవింద్ తండా తో గిరిజనులతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ!!కార్యకర్తలతో రంగులు జల్లుతూ, బ్యాండ్ మేళా మధ్య డాన్సు లు చేస్తూ హోలీ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..!!నియోజక వర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.మన సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ప్రతీ పండగకు ఒక పరమార్థం ఉంటుందని అన్నారు.హోలీ అన్ని రంగుల కలయిక అని, సంతోషం,సామరస్యంతో కేరింతలు కొడుతూ నిర్వహించుకున్నట్లు తెలిపారు. గిరిజన తండాలో ఆలేరు ఎమ్మెల్యే సంబరాలు జరుపుకోవడం గొప్ప విషయమని ఎస్టీ సోదరులతో పండుగ జరుపుకోవడం మాకు సంతోషాన్ని ఇచ్చిందని తండావాసులు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ్యా నాయక్,ఉపసర్పంచ్ ధీరావత రాజేష్ నాయక్,పలువురు కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచులు గిరిజనులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలలో పోషక ఆహారం

**నేరేడుచర్ల మార్చి 4 ప్రభాతవార్త**

అంగన్వాడీ కేంద్రాలలో సరఫరా చేసే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని వినియోగించుకోవాలని 4,5 వార్డుల కౌన్సిలర్లు కొణతం మంజుల,



శ్రీనివాసులు కోరారు, బుధవారం స్థానిక రాజీవ్ నగర్, నరసయ్య గూడెం లో అంగన్వాడి ఏ ఎల్ ఎం ఎస్ ఈ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్ర ల సేవలను సద్వినియోగంచేసుకోవాలనిఎక్కడ లభించని మంచి పోషక విలువలు కలిగిన బాలామృతం ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సరఫరా జరుగుతుందని ఈ ఆహారాన్ని తల్లులు పిల్లలకు అందించినట్లయితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు, బాలింతలు ప్రతిరోజు ఆరోగ్య లక్ష్మి కి హాజరుకావాలని సూచించారు, ఆయా కార్యక్రమాలలో సూపర్వైజర్ ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అనసూయ, అంగన్వాడీ టీచర్లు పాపమ్మ, శాంతి, బి విజయ, ఆశా వర్కర్ వి రమణ, వివో కార్యదర్శి చాడ అనూష, కోశాధికారి మన్నెం శిరీష గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యల్లాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పాలకీడు మార్చి 04, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పాలకీడు మండలంలోని యల్లాపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి గారి




అధ్యక్షతన జరిగింది. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల సురేష్ ప్రారంభించి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆసుపత్రిలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బండారు స్వాతి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య, ఉపాధ్యాయులు గంధం ధర్మరాజు, షేక్ అబూబకర్ సిద్ధిక్, వైద్య సిబ్బంది కావ్య, సరిత తదితరులు పాల్గొన్నారు. శిబిరానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.

## శ్రీస్వయంభూ శివలింగమునకు ఘనంగా మహాలింగార్చన

**మేళ్ళచెర్వు మార్చి 04 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో బుధవారం ఆలయశుద్ధి, పుణ్యాహవచనం, సంప్రోక్షణ, గణపతి ఆరాధనలు, మహాలింగార్చన, బిల్వ అర్చనలు, రుద్రాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, గుడిసేవలు, దైవనామస్మరణ భజనలు, గోపూజ, విశేష అర్చనలు, ఆరాధనలు, ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ పెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, సాయిమా ోహశర్మ, కూనిరెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ వాసవి వనితక్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో హోళీ వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 4, ప్రభాత వార్త :**

హుజూర్ నగర్ స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్ లో బుధవారం వాసవి క్లబ్ వాసవీ వనిత క్లబ్ లెజెండ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ పండ గ సంబరాలు ఎంతో వైభోగంగా ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందోత్సవాలతో ఆర్యవైశ్య మహి ళలు పట్టణ ప్రముఖులు చిన్న పిల్లలు కలిసి



చక్కగా జరుపు కున్నారు. ఈ హోలీ సంబరాల లో ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి, పాల్గొన్నా రు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆర్ఎస్ ఉప్పల రామ్ నరే ష్ జెడ్ సి కరాలపాటి పాపారా వు అధ్యక్షులు వీరవెల్లి వెంకటే శ్వర్లు ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు కోశాధికారి కాళంగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ జెడ్ సి పోలి శెట్టి ఝాన్సీ వెంకటేశ్వర్లు, అధ్య క్షురాలు పెనుగొండ రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు ప్రధాన కార్య దర్శి వెచ్చ శ్యామల మాధవ్ కోశాధి కారి ఆరేటి వెంకటలక్ష్మి, కన్నె గుండ్ల అశోక్ వర్తక సంఘం ప్రెసి డెంట్ నీరుమళ్ళ నరసింహారా వు, చేపూరి అనంత రాములు పెండ్యాల నాని హరీష్ నరసిం హరావు సతీష్ చిరంజీవి కిరణ్ చంద్రశేఖర్ శ్రీనివాస్ దయాకర్ గీత ప్రవల్లిక స్రవంతి మోనిక విజయలక్ష్మి, కళ్యాణి మాధురి మోనిక స్రవంతి కొత్త కళా వతి, వీరవెల్లి పద్మావతి, శ్రీలత, రాధ, శిరీష, భవాని రాధ లు పాల్గొన్నారు

## శ్రీవేంకటేశ్వరునికి వైభవంగా పుష్పార్చనలు

**మేళ్ళచెరువు మార్చి 04 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయములో శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ



వేంకటేశ్వరస్వామి ఆలయములో బుధ వారం సంధర్భముగా పుష్పార్చనలు, అభిషేకములు, అమ్మవార్లకు కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనంప్రసాదాచార్యులు, మోహన్ కృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాళను, సూత్రాలను శ్రద్ధగా పాటించాలి

**మేళ్ళచెరువు మార్చి 04 ప్రభాతవార్త:**

స్థానిక మైహోం ఇండస్ట్రీయస్, మహాసిమెంట్ ప్రాంగణములో బుధవారం జరిగిన 55వ జాతీయ భద్రతా వారోత్సవాల కార్యక్రమాల సభలో యూనిట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భద్రతానియమాళను, భద్రతాసూత్రాలను శ్రద్ధగా పాటించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయీ భద్రతా పద్యాల, పాటల పోటీలలో ఇంగ్లీషులో మొదటి బహుమతి, హిందీలో మూడవ బహుమతి సాధించి రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి, చీఫ్ సెక్రటరీ దానం కిశోర్, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మోహన్బాబు చేతులమీదుగా బహుమతులను అందుకున్న మైహోం ఉద్యోగ కార్మికులను అభినందించారు. ప్రాంగణములో జాతీయభద్రతా జెండాను ఎగురవేసి, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




## బెట్టతండా లిఫ్ట్ పనులను పరిశీలించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**పాలకీడు మార్చి,04, ప్రభాతవార్త**

పాలకీడు మండలంలోని బెట్టతండా గ్రామపంచాయతీ శివారులోని మూసీ నది ఒడ్డున 33 కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న బెట్టతండా లిఫ్ట్ నిర్మాణ పనులను రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి



నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. పనులలో జాప్యం పై అధికారులను హెచ్చరించారు. ఈ సంవత్సరం మే చివరి నాటికి పనులు పూర్తి కావాలని, నాణ్యత ప్రమాణాలతో లిఫ్ట్ నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్ ను అధికారులను ఆదేశించారు. సజ్జాపురం, బెట్టతండా, పాడ్యాతండ గ్రామాలకు చెందిన 2041 ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష ్యంగా ఈ పథకాన్ని చేపట్టినట్టు స్పష్టం చేశారు. ఒక్క ఎకరానికి లక్ష 66 వేల రూపాయల ఖర్చవుతున్న గిరిజన రైతాంగం సమస్యను తీర్చడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు, మాజీ, జడ్పీటీసీ మేరీ రాజు, జితేందర్ రెడ్డి, శేషురెడ్డి, అందే రాజు, పిన్న

## పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యం

**చింతలపాలెం ( ప్రభాత వార్త ) మార్చి 4:**

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్లాంట్ హెడ్ జి ఎన్ బి రావు అన్నారు. బుధవారం మండలంలోని దొండపాడు గ్రామంలో గల జువారీ పరిశ్రమలో 55వ జాతీయ భద్రతా వారోత్సవ ప్రారంభ వేడుకలు జెండా ఎగుర వేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన భద్రత యొక్క ముఖ్య ఉద్దేశాన్ని కార్మికులకు, ఉద్యోగులకు తెలియచేశారు. చిన్నపాటి నిరక్ష ్యం పెద్ద ప్రమాదలకు దారి తీస్తుందన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 4 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జాతీయ భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమలో కార్మికులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్లాంట్ భద్రతా అధికారి కిషోర్ , ఈ భద్రతా వారోత్సవాలలో ఏర్పాటు చేసిన పలు పోటీల వివరాలను తెలియచేసి అందరిని పాల్గొనవలసిందిగా కోరారు.



# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు!
!ప్రభుత్వ ఆసుపత్రులు విశ్వాస కేంద్రాలుగా మారాలి
రోగుల సేవలపై రాజీ లేదు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



:ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల అమలును సమీక్షించారు. ఆసుపత్రిలో ఎన్ని విభాగాలు పనిచేస్తున్నాయి, ఎంతమంది వైద్యులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని, ప్రతిరోజు సగటున ఎంతమంది ఇన్‌పేషెంట్లు చేరుతున్నారో వంటి అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ వార్డులను స్వయంగా సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యులు సమయానికి వస్తున్నారా? సరైన చికిత్స అందిస్తున్నారా? ఆహారం నాణ్యంగా ఇస్తున్నారా?" అంటూ రోగుల నుంచి ప్రత్యక్షంగా సమాచారం సేకరించారు. అవసరమైన అన్ని రకాల ఔషధాలు సమృద్ధిగా ఉండాలని, గడువు ముగిసిన మందులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. రోగులకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు అవసరమైన అన్ని పరీక్షలు అదే ఆసుపత్రిలో చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగాలని, ప్రజల్లో నమ్మకం పెంపొందేలా పనిచేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి హెల్త్ ప్రొఫైల్ నమోదు చేయాలని సూచిస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు, సిబ్బంది అంకితభావంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు, అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జీజీహెచ్‌లో నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన ఫర్నిచర్ కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ పాండు నాయక్, వైద్యులు, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను శాంతి, సామరస్యాలతో జరుపుకుందాం

అధికారుల అప్రమత్తతతో ప్రత్యేక ఏర్పాట్లు
పీస్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పిలుపు
యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



: రాబోయే రంజాన్ పండుగను ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాలులో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ సమక్షంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగను సోదరభావంతో, శాంతి భద్రతలకు భంగం కలగకుండా జరుపుకోవాలని సూచించారు. ప్రార్థనా స్థలాల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పండుగ రోజుల్లో పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల సహకారంతో రంజాన్ పండుగను పూర్తి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ అధికారి జయమ్మ, మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, సంబంధిత శాఖలఅధికారులు, పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికకు కట్టుదిట్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణకు అధికారులకు దిశానిర్దేశం
సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు
యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

అనురాగ్ జయంతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజుల కార్యక్రమానికి సంబంధించి ప్రతి శాఖ స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. శానిటేషన్, రెవెన్యూ శాఖలో పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, ఆరోగ్యం, గృహ నిర్మాణం, విద్య, అంగన్‌వాడీలు, వ్యవసాయం, వసతి గృహాలు, ధాన్యం కొనుగోలు తదితర శాఖల పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రజలకు విధి విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ పారదర్శకతతో సేవలందించాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ అంశాలపై పూర్తి నివేదికలు సిద్ధం చేసి సమయానుకూలంగా సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయ, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

మోతె, మార్చి 4 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం బుధవారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. పూజారుల వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. కళ్యాణాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి భక్తులు తెల్లవారుజామునే ఆలయానికి చేరుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య కళ్యాణ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి. కళ్యాణం అనంతరం భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## వైభవంగా సాగిన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి గరుడ సేవ

మోత్కూరు మార్చి 04 ప్రభాతవర్త;



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు గరుడ సేవ వాహనంపై స్వామివారి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనసయ్య, వైస్ ఛైర్మన్ పల్లెర్ల వెంకన్న, దేవాలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్‌లు ప్రత్యేక పూజలు చేసి గరుడ సేవను ప్రారంభించారు. అనంతరం పద్మశాలి కాలనీ, డ్రైవర్స్ కాలనీ, శ్రీ వెంకటేశ్వర కాలనీ, వడ్డెర కాలనీ, సుందరయ్య కాలనీ, అంగడి బజారు, మున్సిపాలిటీ కార్యాలయం, చెరువు కట్ట ప్రాంతాల గుండా శోభాయాత్ర కొనసాగింది. ప్రతి వీధిలో భక్తులు హారతులు పట్టి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్‌తో పాటు బుర్ర యాదయ్య, బయ్యని రాజు, ఉయ్యాల అంజయ్య, బుర్ర కృష్ణా, గుండు శ్రీను, మందుల సురేష్, బుర్ర నర్సయ్య, జన్నూరు బిక్షపతి, జెనిగల శ్రీను, బిల్లపాటి మహేందర్ రెడ్డి, శివ, బోయిని వెంకన్న, వంగాల బాబు, కమిటీ సభ్యులు పోలోజు శేఖరాచారి, బందేల రవి, పోచం అంజయ్య, తోట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



సమయపాలన పాటించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని బాలసదనం ను ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది అటెండన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులు ఎంత మంది ఉన్నారని, ఏ ఏ తరగతులు చదువుతున్నారని అడిగి తెలుసుకొని వారితో మాట్లాడారు. రుచి కరమైన భోజనం అందిస్తున్నారా అని అడిగి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థుల సమస్యల గురించి అడగగా మ్యాజిక్ టీచర్ కావాలని తెలుపగా మ్యాజిక్ టీచర్ ను తాత్కాలికంగా నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులందరికీ హెల్త్ ప్రొఫైల్ తప్పనిసరిగా ఉండాలని, వాటర్ ఫిల్టర్ పనిచేయడం లేదని తెలపడంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బెడ్ షీట్ లు సరిగా లేకపోవడం తో కొత్త బెడ్ షీట్లు ఇవ్వాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న బాలసదనం భవనం యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు, మున్సిపల్ కమిషనర్ రామలింగం తహసీల్దార్ జగన్ మోహన్ ప్రసాద్, బీ ఆర్ బీ కో ఆర్డినేటర్ అనంత లక్ష్మీ, యశోద, బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.

